తీన్మార్
తెలుగు దినపత్రిక

# సాహెూరే బ్రెజిల్

ప్రపంచవ్యాప్తంగా 'పెట్టుబడి' రాకాసికి తలొగ్గి పర్యావరణాన్ని, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న పాలకులకు పూర్తి భిన్నమైన మార్గంలో బ్రెజిల్ అధ్యక్షులు, వర్కర్స్ పార్టీ నేత లూలా డ సిల్వా నడుస్తున్నారు. ప్రజల ప్రాణ రక్షణకు ప్రత్యేకించి అమాయకులైన ఆదివాసీల సంక్షేమం విషయంలో మడమ తిప్పని నేతగా లూలా ప్రఖ్యాతినొందారు. ప్రపంచ ఊపిరితిత్తులుగా భావించే అమెజాన్ అడవుల్లో అక్రమ ఖనిజ తవ్వకాలకు పాల్పడుతున్నవారిపై యుద్ధం ప్రకటించారాయన. ఇదేమీ చిన్న విషయం కాదు. అమెరికా కీలుబొమ్మ బోల్సోనారో నేతృత్వంలోని గత ప్రభుత్వం అమెజాన్ అడవుల్లో అక్రమ బంగారం తవ్వకాలకు లాకులెత్తి అక్కడి మూలవాసులైన యనోమామి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిం ది. అక్రమ ఖనిజ తవ్వకాలను అడ్డుకునేందుకు యత్నించిన యనోమామి ప్రజలపై మైనింగ్ మాఫియా క్రూరమైన దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. భారీ స్థాయిలో అమెజాన్ అడవుల విధ్వసమూ జరిగిపోయింది. పరిసర ప్రాంతాల్లోని యురారికో ఎరా వంటి నదీ జలాలన్నీ ఖనిజ వ్యర్థాలతో కాలకూట విషంగా మారిపోయాయి. యనోమామి ప్రజలు అంతుచిక్కని వ్యాధుల బారినపడ్డారు. పోషకాహారలేమితో, నయం కాని రుగ్మతలతో ఆ ప్రాంతం నిస్తేజంగా మారింది. ఇంతటి విధ్వంసం యథేశ్ఛగా సాగిపోవాడానికి అక్రమ మైనర్లకు అండగా నిలిచిన అప్పటి బోల్సోనారో ప్రభుత్వమే ప్రధాన కారణం. అక్రమ మైనింగ్ కారణంగా అమెజాన్ అడవుల్లో మానవ హననం జరిగిపోతోం దంటూ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘంతో సహా అనేక పర్యావరణ, పౌర హక్కుల ఏజెన్సీలు నెత్తినోరూ మొత్తుకున్నా.. దున్నపోతుపై వర్షం పడిన చందంగా బోల్సోనారో వ్యవహరించా రు. పోర్చుగీసులో గ్యారిపేయిరస్‌గా పిలుచుకునే అక్రమ బంగారు ఖనిజ తవ్వకందార్లు 1970, 80లలోనే యనోమామి భూముల్లోకి చొరబడి ఖనిజ తవ్వకాలను యథేచ్ఛగా సాగించారు. ఆ తర్వాత 1990లలో యనోమామి ప్రజల భూభాగాన్ని 96 లక్షల హెక్టార్లకు కుదించి మైనింగ్ నుంచి ఆ ప్రాంతాన్ని మినహాయించారు. లక్షలాది మంది అక్రమ ఖనిజ తవ్వకం దార్లను యనోమామి భూభాగం నుంచి వెళ్లగొట్టారు. 2018 ఎన్నికల్లో పచ్చి మితవాద నాయకుడు బోల్సోనారో అధ్యక్షుడవ్వడంతో అక్రమార్కులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. కుదించిన యనోమామి భూభాగంలోనూ ఖనిజ తవ్వకాలు యధేచ్ఛగా సాగిపోయాయి. అత్యంత విలువైన ఖనిజ సంపదను మూలవాసులకు ఎలా వదిలేస్తామంటూ? బోల్సోనారో నిర్లజ్జగా ప్రకటించారు. దీంతో అమెజాన్ అడవుల్లో మారణహెూమం సాగింది. 'ఆదివాసీల నెత్తుటి రుచి మరిగిన ప్రభుత్వం'గా యనోమామి ప్రజలు బోల్సోనారో సర్కార్‌పై పోరు సల్పారు. వారికి లూలా డ సిల్వా అండగా నిలిచారు. పాశ్చాత్య దేశాల కుట్రలతో అక్రమ కేసుల్లో జైలు పాలైన లూలా గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అద్భుత విజయం సాధించారు. ఈ ఏడాది జనవరి 1న బాధ్యతలు చేపట్టినదే తడవుగా ప్రజా సంక్షేమాలు ఒక వైపు కొనసాగిస్తూనే సహజ వనరులను, పరిశ్రమలను జాతీయం చేస్తూ సాహెూరే బ్రెజిల్ అంటూ ప్రశంసలు అందుకుంటున్నారు.ఆతర్వాత 1990లలో యనోమామి ప్రజల భూభాగాన్ని 96 లక్షల హెక్టార్లకు కుదించి మైనింగ్ నుంచి ఆ ప్రాంతాన్ని మినహాయించారు. లక్షలాది మంది అక్రమ ఖనిజ తవ్వకం దార్లను యనోమామి భూభాగం నుంచి వెళ్లగొట్టారు. 2018 ఎన్నికల్లో పచ్చి మితవాద నాయకుడు బోల్సోనారో అధ్యక్షుడవ్వడంతో అక్రమార్కులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. కుదించిన యనోమామి భూభాగంలోనూ ఖనిజ తవ్వకాలు యధేచ్ఛగా సాగిపోయాయి. అత్యంత విలువైన ఖనిజ సంపదను మూలవాసులకు ఎలా వదిలేస్తామంటూ? బోల్సోనారో నిర్లజ్జగా ప్రకటించారు. దీంతో అమెజాన్అడవుల్లో మారణహెూమం సాగింది.బోల్సోనారో వినాశకర విధానాలన్నిటినీ క్రమంగా రద్దు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నారు. పెట్టుబడి మత్తులో జోగుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ భజన చేస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలకు వామపక్ష ప్రత్యామ్నాయ దీపస్తంభంగా నిలుస్తున్నారు. 'అక్రమ మైనింగ్ పరిసమాప్తి అయ్యేదాక విశ్రమించ'బోమన్న నినాదంతో సమరభేరీ మోగించి పర్యావరణ పరిరక్షణ పట్ల, ఆదివాసీ ప్రజల పట్ల వామపక్షాలకున్న నిబద్ధతను చాటి చెప్పారు.పర్యావరణ పరిరక్షణ గురించి ప్రపంచ మానవాళికి ఒకవైపు నీతులు చెబుతూ ఇంకోవైపు నుంచి గోతులు తవ్వుతున్న అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు బ్రెజిల్ చేపట్టిన ఆపరేషన్ ఒక గుణపాఠం

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

- హాజరు కాని పలు శాఖల అధికారులు
- పలు సమస్యలపై సభలో ప్రస్తావన మరియు చర్చ
- సభలో కార్మిక శాఖ నిర్లక్ష్యంపై మండిపాటు






భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం సంబందించి సర్వసభ్య సమావేశం ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు గైహాజరైనారు. ఉదయం 11:00 గంటలకి ప్రారంభమైన ఈ సమావేశంలో శాఖల వారీగా నివేదికలు చదివి వినిపించగా, హాజరైన సభ్యులు చర్చలు జరిపారు. విద్యుత్ శాఖ అధికారులు నివేదిక సమర్పించే క్రమంలో తుమ్మలగూడెం, శోభానాద్రిపురం తో పాటు పలు గ్రామాలలో పాఠశాలలో విద్యుత్ కలెక్షన్ తొలగించడం జరిగిందని, వచ్చేది ఎన్నికల సమయంలో ఇబ్బంది కాకుండా చూడాలని మండల తహశీల్దార్ ప్రస్తావించగా మండల విద్యుత్ శాఖ అధికారి స్పందించి ఆ పాఠశాలలతో పాటు చాలా పాఠశాలలు బిల్లులు వేల రూపాయలతో బకాయిలు ఉన్నందున తొలగించామని, ఆ సంబంధిత శాఖ అధికారులు చోరువ తీసుకుని, పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లక్ష్మాపురం గ్రామంతో పాటు చాలా గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని, కొన్ని గ్రామాల్లో వచ్చే నీరు సరిపోవడం లేదని, సర్పంచ్ లు సభలో ప్రస్తావించారు. రోడ్డు మరియు భావనల శాఖ అధికారులు పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ప్రస్తావించారు. కార్మిక శాఖ అధికారులు కాకుండా కార్యాలయం నుండి మొక్కుబడిగా ఒకరిని ఒక పేపర్ ఇచ్చి పంపించడాన్ని సభలో మండిపడ్డారు. మొక్కుబడిగా ఒక్క పేపర్ తీసుకుని వచ్చి, ఎటువంటి సమాచారం లేకుండా కేవలం 36 లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేశామని, ఒక్క విషయం చెప్పడానికే వచ్చారా అని, లేబర్ డిపార్ట్మెంట్ లో ఇప్పటి వరకు కార్డులు ఎన్ని, ఎవరెవరికి కార్డులు జారీ చేశారు, ఎంత మంది ఇన్సూరెన్స్ కోసం ఎంత మంది దరఖాస్తులు చేసుకున్నారు, ఎంత మందికి క్లైమ్ చెల్లించారు. ఎంత మందికి మొదటి, రెండవ ప్రసవం కింద దరఖాస్తులు చేశారు, ఎంత మందికి క్లైమ్ చెల్లించారు. అనే విషయం సభలో అడుగగా ఎటువంటి సమాచారం లేకుండా దిక్కులు చూసే పరిస్థితి ఏర్పడింది. అనంతరం మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే స్పందించాలని, వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తూ, పని చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు సమస్యలు చూపించే విధంగా పని తీరు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పన్న లక్ష్మిజగన్మోహన్, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఎంపిడిఓ జి.జలేందర్ రెడ్డి, మండల తహశీల్దార్ లాల్ బహదూర్, రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, మునిపంపుల ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ అశ్విన్, మండల విద్యాధికారి ఎం.శ్రీధర్, ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి జె. నర్సింగారావు, పంచాయితీ రాజ్ ఇంజనీర్ గాలయ్య, కార్మిక శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, పలు శాఖ కార్యాలయాల సిబ్బంది తో పాటు సర్పంచ్ లు గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, పిట్టా కృష్ణ రెడ్డి, ఎంపీటీసీ లు గరిగే నర్సింహా , గోగు పద్మ సత్తయ్య, గాదె పారిజాత, వేమువరపు సుదీర్ బాబు, పలు శాఖల సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆజాదిక అమృత మహెూత్సవం

- పాల్గొన్న పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ భూమయ్య



ఆలేరు, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేదల హక్కుల కోసం నిజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అలనాటి పోరాట యోధులను స్మరించే భాగంలో భారత ప్రధాని ఆజాదిక అమృత మహెూత్సవం ముగింపు కార్యక్రమాల సందర్భంలో దేశంలోని అన్ని ప్రాంతాల , స్వాతంత్ర సమరయోధులు పోరాటం చేసిన ప్రాంతం నుండి పోరాట యోధులు నడిచిన నేల నుండి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపవలసిందిగా ప్రధానమంత్రి ఆదేశానుసారంగా ఈరోజు కొలనుపాక గ్రామంలో బెల్లంకొండ మాదవులు, అనంతుల రాఘవరెడ్డి నడిచిన నేల నుండి ఈరోజు పోస్టల్ శాఖ తరపున పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ కే భూమయ్య మట్టిని సేకరించారు. దీనిని ఢిల్లీకి పంపించబడును ఈ కార్యక్రమంలో వారి యొక్క వారి యొక్క కుమారులు అయినటువంటి బెల్లంకొండ విజయకుమార్, అనంతుల నారాయణరెడ్డి ద్వారా మట్టి సేకరణ చేశారు. ఈ యొక్క మట్టిని ప్రధానమంత్రి ఆదేశానుసారము ఢిల్లీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీఎం శ్రీకాంత్, కొలనుపాక గ్రామ కార్యదర్శి రామకృష్ణ, రాఘవపురం కార్యదర్శి తిరుమల చారీ, ఏబీపీఎం అరుణ్ కుమార్, ఎం ఓ బాలకృష్ణ, బోగ శ్రీనివాస్, నల్లగొని బలరాం గౌడ్, బండి రమేష్, మాసాపేట నరేందర్, తీరాల శంకర్, బొమ్మన కార్తీక్, బైరి కాలందర్ గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంతాపం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు క్రీస్తు శేషులు దాసరాజు మహేష్ తల్లి మరణం వార్త విని జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, శనివారం ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. విషయం తెలుసుకున్న మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంతక్రియల ఖర్చుల నిమిత్తం పంపిన రూ.5000/– వేల రూపాయలను అందచేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రాల రమేష్, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



ఆలేరు, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): ఆలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో 8 కోట్ల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, 3 కోట్ల రూపాయలతో పురపాలక భవనము, 3 కోట్ల రూపాయలతో మెయిన్ రోడ్డు కి ఇరువైపులా సిసి రోడ్లు, 7వ వార్డులో 1 కోటి రూపాయల సమీకృత మార్కెట్ నుండి స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్, 8వ, 9వ వార్డులలో 69.00 లక్షల స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్, 7వ వార్డులో 25.00 లక్షల జంక్షన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి, వార్డుల్లోని సమస్యలను గుర్తించి ఆయా వార్డుల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మురిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, కౌన్సిలర్లు బేతి రాములు, కోఆప్షన్ సభ్యులు సీస రాజేష్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, తదితరులున్నారు.


# గడప గడపకు ధర్మసమాజ్ పార్టీ



- సూర్య ప్రకాష్ మహారాజ్

వనపర్తిటౌన్,సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి టౌన్ లో గడపగడపకు ధర్మ సమాజ్ పార్టీ కార్యక్రమాన్ని శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 21 వార్డులో తీసుకెళ్ళారు. ఈ యొక్క కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రతిపాదన అభ్యర్థి సూర్య ప్రకాష్ మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ ట్రెజరర్ ఆంజనేయులు మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీ ప్రచార జిల్లా కార్యదర్శి కడుకుంట్ల కురుమన మహారాజ్, టౌన్ నాయకులు రవి మహారాజ్, రవి మహారాజ్, ఏసు మహారాజ్, పానుగంటి శేషన్న మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.


# కమ్యూనిస్ట్ పార్టీ భవన నిర్మాణం కోసం సిమెంట్ బహుకరణ



తుర్కపల్లి, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): మండల కేంద్రములో నూతనంగా నిర్మిస్తున్న భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఎం) కార్యాలయం భవన నిర్మాణం కోసం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తన తండ్రి స్వర్గీయ కాంగ్రెడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ జ్ఞాపకార్థం 30 బ్యాగుల సిమెంట్ కు అయ్యే ఆర్థిక సహాయంను సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి సిపిఎం పార్టీలో పేద ప్రజల కొరకు నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. తన తండ్రి పేరు మీద సిపిఎం పార్టీ నూతన భవన నిర్మాణానికి సహకరించిన వెంకటేష్ గౌడ్ కు సిపిఎం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి ఎంపిటిసి సభ్యులు గిద్దే కర్ణాకర్, సిపిఎం మండల నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, పాల సంఘం చైర్మెన్ జిట్టా కిషన్ యాదవ్, నాయకులు గుగులోత్ దూప్ సింగ్ నాయక్, దాన బోయిన వెంకటేష్, గొప్ప కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న పాలమూరులో మోడీ బహిరంగ సభ

- విజయవంతం చేయాలని పిలుపు
- బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కంచ ఆంజనేయులు



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): అక్టోబర్ 1న మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ పాలమూరు పర్యటన సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. పాలమూరులో జరిగే సభకు పెబ్బేరు పట్టణంలో 12 వార్డ్ ల నుంచి పెద్ద సంఖ్యలో జనాన్ని తరలించాలని సభా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలను జన సమీకరణ చేయాలని కంచ ఆంజనేయులు కోరారు.
నరేంద్ర మోడీ భారతదేశ ఘనతను ఇతర దేశాలకు చాటారని కంచ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సభ విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త మరియు బిజెపి అభిమానులు పెద్ద మొత్తంలో తరలి రావాలని సూచించారు.

# చెట్టుకి బైక్ డీకొని వ్యక్తి మృతి



చిట్యాల, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): చెట్టుకి బైక్ డీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలంలోని పెరేపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే కళ్లెం బొందయ్య(60) తండ్రి గుర్రప్ప, కులం బేడబుడగ జంగాల, వృత్తి: భిక్షాటన (బాలసంతు), స్వగ్రామం వలిగొండ మండలం, అను అతడు గత పది రోజులుగా వెలిమినేడు గ్రామంలో ఉంటూ తన కుల వృత్తిలో భాగంగా బిక్షాటన చేసుకుంటూ ఉండగా, అదే క్రమంలో శుక్రవారం పేరేపల్లి గ్రామానికి వెళ్లి బిక్షాటన చేసుకొని, టిఎస్30డి3716 నంబర్ గల బైక్ మీద వెలిమినేడు కి వస్తుండగా, సాయంత్రం సుమారు 06:00 గంటల సమయంలో పేరేపల్లి శివారులో మూల మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు డీ కొట్టగా వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. మృతుడి భార్య కళ్లెం ఎల్లమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి

- అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కూకట్ పల్లి కేబిహెచ్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీయిమెంట్ విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ ఇంటర్మీడియట్ ఒకేషనల్ పారామెడికల్ కోర్స్ ఐటిఐ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ వివిధ విద్యాసంస్థలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ వెనుకబడిన పేద విద్యార్థుల కోసం 2021, 2022, 2023 విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు ఫీజు రీయిమెంట్ డబ్బులు నేరుగా విద్యార్థులు బ్యాంక్ అకౌంట్లో వేయాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ ఐటీ శాఖ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, విద్యాశాఖ మంత్రి సబిత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఏ.అజయ్, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం

**– టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు**






ఆలేరు, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం టీజేయు జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించింది జర్నలిస్టులేనని ఆయన అన్నారు. టీజేయు ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి చింతకింది కృష్ణ సభ అధ్యక్షులుగా వ్యవహరించిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. జర్నలిస్టులకు రావలసిన న్యాయమైన డిమాండ్లలో అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మరియు హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులకు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రధాన సౌకర్యాన్ని కల్పించాలని, జర్నలిస్టులపై అరికట్టాలని దానికి ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలన్నారు. 15 సంవత్సరాల పైబడిన జర్నలిస్టులకు రూ.15000/- రూపాయల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, 10 లక్షల రూపాయలతో కూడిన ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించాలని జర్నలిస్టులకు జర్నలిస్టు బందు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 25 వేల రూపాయలు కల్పించాలని కోరారు. ఈ మహాసభలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదల నగేష్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ, బిజెపి రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదగాని హరిశంకర్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఐఎస్డబ్ల్యూజె వర్కింగ్ కమిటీ సభ్యులు కపిలవాయి రవీందర్, టిజేయు రాష్ట్ర కార్యదర్శి బింగి స్వామి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీజేయు ఆలేరు మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా కార్యదర్శి బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దూడల అంబిక, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కంది చంద్రకళ, గుండాల మండల అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, ఆత్మకూరు మండలం ప్రధాన కార్యదర్శి అజీజ్, రాజాపేట మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, భువనగిరి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఎండి జహంగీర్, బాపూరావు, అశోక్, రవి, రామయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




తుర్కపల్లి, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం దీపిక కి రూ.55000/- ,పలుగుల చిన్న రాములు కి రూ.25000/- రూపాయల చెక్కులను మంజూరు చేయించినటువంటి చెక్కులను ఈరోజు వాసాలమర్రి గ్రామంలో లబ్ధిదారులకు ఎంపీపీ భూక్య సుశీల రవీందర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ లు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కనక నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ తోడేటి జహంగీర్, మాజీ సర్పంచ్ తడక బాలరాజ్, కొక్కొండ సత్తయ్య, చిన్నరాజు బాల్రాజ్, పరమేష్ యాదవ్, దుడుక కరుణాకర్, గోనె సందీప్, జైరిపోతుల యాదగిరి, బొట్టు నరేష్, కొండ అంజయ్య, కొండ శేఖర్, బొల్లారం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

**– సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ జ్యోతి పిలుపు**





తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ వారసత్వాన్ని కొనసాగించాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. మొగిలిపాక గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ను పట్టిపీడిస్తున్న నైజాం సర్కార్కు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులు ముద్దసాని వెంకట నరసింహారెడ్డి, వారాల లచ్చయ్య, యాసబుగ్గరాంరెడ్డి, ఇలాంటి వారు ఈ ఊరికి వన్నెతెచ్చారని వాళ్ళ యొక్క వారసత్వాన్ని కొనసాగించాలని, ఆమె పిలుపునిచ్చారు. నేటి పాలకులు ప్రజలను మోసగిస్తూ ప్రజలపై భారాలను మోపుతూ నిత్యవసర వస్తువుల సరుకులను గ్యాస్ పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, ప్రజా సమస్యలు ఇల్లు, ఇళ్ల స్థలాలు పెన్షన్స్ డబల్ బెడ్రూంలో సాధనకై పోరాటాలు నిర్వహించాలని, ఆమె పిలుపునిచ్చారు సభకు అధ్యక్షులుగా మొగిలిపాక గోపాలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురహలు అప్పం రాజేశ్వరి, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తిరెడ్డి, కావిడి సురేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి, వెల్మకన్నె బాలరాజు, తుర్కపల్లి ఉపసర్పంచ్, సభ ప్రారంభానికి ముందు సిపిఎం శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ, జెండా ఆవిష్కరించారు. జక్క రాఘవరెడ్డి, సంఘీ శ్రీనివాస్, మొగిలిపాక జహంగీర్, మర్ల నరసింహ, దోనూరి నిర్మల, కల్లూరి నాగమణి, రేష్మ, కోత్త లలిత, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 58, 59 ద్వారా ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ఉపయోగించుకోవాలి

**కాప్రా తహసీల్దార్ మతిన్**



జవహర్ నగర్, సెప్టెంబర్ 30 ( తీన్మార్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రత్యేకంగా జీవో నెంబర్ 58 మరియు 59 ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసింది. దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు డిమాండ్ నోటీసు పొందిన తర్వాత డబ్బులు చెల్లించి వారి స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని తాసిల్దార్ మతిన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జీవో నెంబర్ 59 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ మేకల కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మతిని మాట్లాడుతూ ఆక్రమిత ప్రభుత్వ భూములు నివసిస్తున్న పేద ప్రజలు జీవో నెంబర్ 58 మరియు 59 ద్వారా తమ ఇళ్లను రెగ్యులర్ చేసుకోవాలని అప్పుడే యజమాని హక్కులు వస్తాయని చెప్పారు. కొంతమంది డిమాండ్ నోటీసులు తీసుకున్న కూడా డబ్బులు కట్టకుండా ఈ అవకాశాన్ని కోల్పోకూడదని ప్రభుత్వ మూడు దఫాలుగా అవకాశం ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు డిమాండ్ నోటీసు అందుకున్న ప్రతి ఒక్కరూ చెల్లింపులు జరిపేలా చేయడం అందరి బాధ్యత అని తాసిల్దార్ చెప్పారు. ఎవరైతే డిమాండ్ నోటీసు డబ్బు చెల్లించకుండా ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా ఉన్న వారిపై తగు చర్యలు తీసుకుంటానని కాప్రా తాసిల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, శారద మనోహర్ రెడ్డి, మెట్టు వెంకన్న, సతీష్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఇంటింటి సర్వే

**– జ్వరం, సీజనల్ వ్యాధుల లక్షణాల గుర్తించే యోచన**
**– పిల్లల, పెద్దలు భాగస్వామ్యం కావాలి**
**– డాక్టర్ల పిలుపు**







రామన్నపేట, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్):సీజనల్ వ్యాధులు, విషా జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా మండలము లోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మునిపంపుల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి,జ్వరంతో బాధపడుతున్న మరియు ఇతర లక్షణాలు ఉన్న పేషంట్లకుమందులు అందియడం మరియు రక్త నమూనా స్లైడ్స్ తీసి పరీక్షలకు పంపియడం జరుగుతుందని, జ్వరం లక్షణాలు తీవ్రంగా ఉన్న వారినిపైపెద్ద ఆసుప్రిలకు పంపిస్తామనితెలియజేశారు. ఈ కార్యక్రమాన్నిఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మిజగన్మోహన్, ఎంపీటీసీ వనం హర్షినిచంద్రశేఖర్, ఎంపీటీసి గొరిగే నర్సింహులు హాజరై పరిశీలించారు. ఇదే విధంగా మండలం లోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు, పెద్దలు సహకరించి భాగస్వామ్యం కావాలని ఒక ప్రకటనలో తెలియ జేశారు.

# వనపర్తిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి

**– పార్టీని దైవంగా కార్యకర్తలను ఆత్మీయులుగా చూడాలి**
**– జనంలో నేను జనం కోసం నేను**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి విజయం తర్వాత వనపర్తి పలు అభివృద్ధి పనులకు నోచుకుంది. గత ప్రభుత్వంలో వనపర్తి అభివృద్ధిని చూసి చాలా మంది తిట్టుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వనపర్తి లోని చాలా పరిశ్రమలు, కాలేజీలు మరియు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో వనపర్తికి వెళ్లాలంటే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. వనపర్తి రోడ్డు కటింగ్ చేయాలంటే ఏ ఒక్క నాయకుడు ముందుకు రాలేదు. ఇప్పుడు నిరంజన్ రెడ్డి షాప్ యజమానులను ఒప్పించి వాళ్ళ షాపులు కట్ చేసి రోడ్డు పనులు అతివేగంగా పూర్తి చేశాడు. దీంతో వనపర్తి కష్టాలు మరియు వాహనదారుల కష్టాలు తీర్చిన గొప్ప నాయకుడు నీళ్ల నిరంజనుడు తెలంగాణ రాకముందు వైద్య విద్యను అభ్యసించాలంటే బయటి దేశాలకు వెళ్ళవలసి ఉంటుండే, ఇప్పుడు వనపర్తి పట్టణంలో మెడికల్ కాలేజ్ రావడానికి ఎంతోగానో కృషిచేసి బయటి రాష్ట్రాల నుంచి వచ్చి మన వనపర్తి లో విద్యను అభ్యసిస్తున్నారంటే మన వనపర్తి ఘనత నలుమూల రాష్ట్రాలకు చాటి చెప్పారు.

# ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– గొర్రెల మేకల పెంపుదారుల సంఘం జిల్లా కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్**




యాచారం, సెప్టెంబర్ 30(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె 6వ రోజు సందర్భంగా గొర్రెల మేకల పెంపదారుల సంఘం మద్దతు తెలిపారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలని టిబి స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహకారదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, జిఎంపిఎస్ మండల నాయకులు రమేష్, ఆశ వర్కర్లు ముక్తా బాయ్, స్వరూప, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష, జంగమ్మ, మమత, ముక్తాబాయి, బాలమ్మ, సువర్ణ, నరసమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి మంజుల, సరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేవి, బాలమని, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు ప్రజా సంక్షేమం కోసమా.. పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసమా?

**– గృహలక్ష్మి పథకంలో అధికార పార్టీ నేతల అత్యుత్సాహం**
**– గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపికలో ప్రజల అసహనం**
**– ఇండ్లు, భూములు ఉన్న బిఆర్ఎస్ నాయకులను ఎంపిక చేయడం అప్రజాస్వామికం**
**– సవరించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్**



గోవిందరావుపేట, సెప్టెంబర్ 30 (తీన్మార్ న్యూస్): శనివారం రోజున గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామంలో గృహలక్ష్మి పథకంలో జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ గ్రామస్థులు గ్రామ పంచాయితీ దగ్గర ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టగా అట్టి కార్యక్రమానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక అప్రజాస్వామికం అని వెంటనే అర్హులైన వారిని ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన చేయాలి అని, గత ప్రభుత్వాలు అలాగే సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన తొలగించడానికి పథకాలు ప్రవేశ పెట్టారు అవి అందరికీ చేరువయ్యాయని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలన కొరకు కాకుండా పార్టీ సంక్షేమం కొరకు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై గృహలక్ష్మి మరియు దళిత బంధు పథకాలను తప్పు దోవ పట్టించిన కలెక్టర్ వెంటనే విడుదల చేసిన జాబితాను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలం అందేలా చర్యలు చేపట్టాలని లేకపోతే ప్రజా సంఘాలు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం అని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఉండే హక్కులు, ప్రతి పక్ష ఎమ్మెల్యేకు లేకుండా చేస్తున్నారని, ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎమ్మెల్యేను అవమానపరుస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క గెలుపును ఆపలేరని, అధికారులతో ఇలాంటి దొంగ రాజకీయాలు చేస్తున్నాయి అని అన్నారు. ఇలాంటి దొంగ రాజకీయాలు చేస్తే గెలవరు, నిజమైన సేవ చేస్తే గెలుస్తారు కానీ దొంగ రాజకీయాలు చేయకండి అని హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లక్ష్యం సరే.. మొక్కలేవి?



సారంగాపూర్:రెండేళ్ల పాటు పంచాయతీలు నిర్వహణ కొనసాగించగా కొంత కాలం మేర మొక్కలు కనిపించాయి. కొంత కాలంగా పంచాయతీ చేతులెత్తేయడంతో ప్రస్తుతం మొక్కలు కనిపించకుండా పిచ్చిమొక్కలు, ఏడారిగా మారాయి. దాదాపు అధిక శాతంలో ఇదే పరిస్థితి ఏర్పడింది. ఏటా లక్ష్యాన్ని నిర్దేశించుకుకొని మొక్కలు నాటడంలో చూపుతున్న శ్రద్ధ వాటి సంరక్షణలో మాత్రం కనిపించడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది జిల్లాలోని 380 పంచాయతీల్లో 17.53 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇందులో ఇళ్లలో నాటేందుకు 4.50 లక్షలు కాగా మిగతా మొక్కలు వివిధ ప్రాంతాల్లో నాటనున్నారు. ఇప్పటికే ఆయా పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకం ప్రక్రియ కొనసాగుతుంది. వీటికి తోడు గతంలో పల్లెల్లో కోతుల ఆహార ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేస్తున్నారు. కొంత పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంట ఉన్న మొక్కలు కనిపిస్తున్నా.. మిగతా హరిత వనాలు, మంకీ ఫుడ్ కోర్టులు కనపడకుండా పోతున్నాయి. కొన్నేళ్లుగా జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు 21,308 ప్రాంతాల్లో 233.33 లక్షలు(2.33 కోట్లు) మొక్కలను నాటినట్లు లెక్కలు చెపుతున్నాయి. గతేడాది 2022–23లో జిల్లా వ్యాప్తంగా 1644 ప్లాంటేషన్లలో 25 లక్షల మొక్కల లక్ష్యానికి గానూ 23,99,263 మొక్కలు బతికి ఉన్నట్లు రికార్డుల్లో కనిపిస్తున్నాయి. అధికారుల లెక్కల ప్రకారం గతేడాది 95.97 శాతం మొక్కలు బతికి ఉన్నట్లు లెక్కల్లో చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో కనీసం 50శాతం మొక్కలు బతికి ఉండడంలేదన్ని బహిరంగ రహస్యం. ఇందుకు ప్రతి నెలలో పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీరందించడమే కాకుండా పలు చోట్ల కూలీల ద్వారా కూడా మొక్కలకు నీరందిస్తూ డబ్బులు చెల్లిస్తున్నారు. అయినప్పటికీ మొక్కలు కనిపించకపోవడంతో నిధులు వృథా అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని ప్రతి మండలంలో రెండు కోతుల ఆహార ప్రాంగణాలు ఏర్పాటు చేసి మొక్కలను నాటారు. అనేక ప్రాంతాల్లో వనం కనపడకుండా పోయింది. నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించడంతో అప్పటికే పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ భారంగా మారడంతో వాట నిర్వహణపై చేతులెత్తేశారు. దీనివల్ల ఆయా ప్రాంగణాల్లో మొక్కలు కనపడకుండా పోయి.. పిచ్చిమొక్కలతో నిండిపోగా, మరికొన్ని ప్రాంతాల్లో అసలు మొక్కలే కనపడడంలేదు. దీనివల్ల కోతులు ఇళ్లు, పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. అలాగే ప్రతి ఇంటికి అయిదు చొప్పున మొక్కలు లక్ష్యం కోసం ఇంటింటికి అందిస్తున్నారే తప్పా.. వారికి అవసరమైన మొక్కలను అందించకపోవడంతో తీసుకున్న వెంటనే పక్కన పడేస్తున్నారు. కొందరు ఇంటి ఆవరణలో స్థలం లేనప్పటికీ మొక్కలు అందించడంతో వృథా అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

# ఎదురేలేని మట్టి దందా



పాల్వంచ:జిల్లా కేంద్రంలో నివాస భవనాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణాలు జోరుమీదున్న తరుణంలో మట్టికి డిమాండ్ ఏర్పడింది. మరోవైపు పాల్వంచ – భద్రాచలం, పాల్వంచ – అశ్వారావుపేట మార్గాల్లో వ్యవసాయ భూములు వెంచర్లుగా మారుతున్నాయి. పట్టణ సమీపంలో హైవేకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో ప్రముఖ కంపెనీలు షోరూంలు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నాయి. దీంతో గ్రావెల్‌కు భారీ డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా కొందరు అక్రమార్కులు ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లోని మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పాల్వంచ మండలం పరిధిలోని రాజాపురంలో అసైన్‌మెంట్, పాండురంగాపురం, తోగ్గూడెం, రెడ్డిగూడెంలోని ప్రభుత్వ, అటవీ భూముల్లో నాణ్యమైన మట్టి నిల్వలు విస్తారంగా ఉన్నాయి. వీటిని అక్రమంగా తోడుకుని.. భవన నిర్మాణాలకు తరలించి.. కాసులు చేసుకుంటున్నారు. ఈ దందా వెనక ఓ సిండికేట్ ఉంది. రాత్రి పది గంటలు దాటితే చాలు.. జేసీబీల సాయంతో పదుల సంఖ్యలో లారీలను మట్టితో నింపి డంప్‌కు తరలిస్తున్నారు. తెల్లవారుజామున అయిదు గంటల్లోపు తంతు ముగిస్తున్నారు. రూ.లక్షలు గడిస్తున్నారు. ఇటీవల పాల్వంచ గ్రామీణం ఆర్.ఐ. హచ్చా ఆధ్వర్యంలో రాజాపురం వద్ద రెండు లారీలు, ఒక జేసీబీ, తోగ్గూడెం నుంచి పాల్వంచకు మట్టి నింపుకొని వస్తున్న మరో రెండు లారీలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణం ఎస్సై ఆధ్వర్యంలో రాజాపురం వద్ద మట్టి లారీని సీజ్‌చేశారు. గతేడాది ఇలా సుమారు 20 లారీలను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. వీరికి చిక్కకుండా.. గుట్టుగా నిశీధి వేళల్లో గ్రావెల్ తరలించి కాసుల పంట పండిస్తున్నారు అక్రమార్కులు. నాలుగు గ్రామాల్లోంచి నిత్యం 40 నుంచి 60 లారీల్లో 100 నుంచి 150 వరకు ట్రిప్పుల మట్టిని తవ్వి తరలిస్తున్నారు. బసవతారక కాలనీ పంచాయతీ వీరునాయక్‌తండా సమీపంలో ఓ దేవాలయం పక్కన డంప్ చేస్తున్నారు. అక్కడ్నుంచి సరఫరా చేస్తున్నారు. ఒక్కో లారీ గ్రావెల్‌ను రూ.3–6 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇలా నెలకు సుమారు రూ.2 కోట్ల వరకు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. పలుకుబడి గల ఓ వ్యక్తి ఈ దందాను అదుపులోకి తీసుకుని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. 'అంతా నేనే చూసుకుంటా.. ఎవరూ అడ్డుకోలేరు..' అంటూ ప్రోత్సహిస్తున్నాడని, వ్యాపారుల నుంచి నెలవారీ వసూళ్లు చేస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ, అటవీ, మైనింగ్ అధికారులు ప్రభుత్వ గుట్టలు కరిగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ధ్రువపత్రాల పరిశీలన.. అభ్యంతరాల వెల్లువ



కరీంనగర్ విద్యావిభాగం: ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించిన తాత్కాలిక సీనియారిటీ జాబితాలోని బోధకుల ధ్రువపత్రాల పరిశీలనను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అధికారులు చేపట్టారు. అన్ని విభాగాల నుంచి స్థానిక సంస్థల యాజమాన్యాల పరిధిలో 257 మంది, ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో 38 మందిని జిల్లా విద్యాశాఖ పిలిచింది. మల్టీజోన్ పరిధిలో ప్రధానోపాధ్యాయుల పోస్టులకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించనున్నారు. అయితే ఇప్పటికే సీనియారిటీ జాబితాలు వెల్లడించినా వాటిల్లో పలు లోపాలు ఉన్నట్లు అభ్యంతరాలు వెల్లువెత్తడంతో వాటికి సంబంధించిన వివరాలను మరోసారి పరిశీలించారు. ఇందుకోసం డీఈవో కార్యాలయంలో ప్రత్యేక పరిశీలన బృందాలను ఏర్పాటు చేశారు. జాబితాలోని ఉపాధ్యాయులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, సర్వీసు రికార్డులతో హాజరయ్యారు. సీనియారిటీ జాబితాలో వెలువరించిన వివరాల్లో తప్పులు, చేర్పులు, మార్పులపై అభ్యంతరాలను స్వీకరించారు. అయితే డీఎస్సీ ర్యాంకులు, మార్కులు, నియామక తేదీలు, ఉద్యోగంలో చేరిన తేదీలు వంటి వాటిలో పొరపాట్లు దొర్లడంతో సీనియారిటీలో వారి కంటే వెనుక నిలవాల్సిన వారు జాబితాలో ముందుకొచ్చారని పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పొరుగు జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన వారి సర్వీసును ఇక్కడ విధుల్లో చేరిన తేదీని పరిగణనలోని తీసుకోలేదని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.398 వేతనంతో నియామకమైన వారి క్రమబద్ధీకరణ, నియామక తేదీలు వంటి ఇతర వివరాల్లో కూడా పొరపాట్లు జరిగాయని వాటిని సవరించాలని ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చారు. జిల్లా విద్యాశాఖ ఇలాంటి అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిశీలన చేసి నిజమైతే జాబితాలో సవరించి వరంగల్ ఆర్జేడీకి వాటిని సవరించే పనిలో నిమగ్నమైంది. పదోన్నతిపై ప్రధానోపాధ్యాయుల పోస్టులను తీసుకునే విషయంలో పలువురిలో అనిశ్చితి నెలకొంది. మల్టీజోన్ పరిధిలో ఈ పోస్టులను పదోన్నతి ద్వారా పొందే అవకాశమున్న పలువురు స్కూల్ అసిస్టెంట్లు దీనిని వదులుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న జిల్లాను వదిలి దూరంగా ఉన్న జిల్లాకు పదోన్నతిపై పోస్టింగ్‌ను పొంది పని చేసేందుకు పలువురు అనాసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని వదులుకునేందుకు సిద్ధమవుతున్నా.. వారికి నాట్ విల్లింగ్ అవకాశాన్ని కల్పించడంలేదని పేర్కొంటున్నారు. పదోన్నతి పొందిన వారు కూడా ప్రధానోపాధ్యాయుడి పోస్టులో విధుల్లో చేరని కారణంగా అది ఖాళీగా మిగులుతుందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.దయానంద్ పేర్కొన్నారు. నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను ప్రభుత్వం కల్పిస్తే పదోన్నతిని కోరుకునే మరికొందరికి ప్రయోజనంగా ఉంటుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.దామోదర్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రాజెక్టులకు నిధుల వరద



కుమ్రం భీం ఆసిఫాబాద్, : ఆసిఫాబాద్ మండలం కుమ్రం భీం అడ ప్రాజెక్టు 2006లో రూ.270 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్–టీ నియోజవర్గాల్లోని 45,500 ఎకరాలకు సాగు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిర్మాణంలో జాప్యం కారణంగా ఈ ప్రాజెక్టు వ్యయం ఇప్పటికే మూడింతలు పెరిగింది. ఇప్పటివరకు సుమారు రూ.498 కోట్లు ఖర్చుచేయగా, ప్రస్తుతం ప్రధాన కాలువల నిర్మాణ పనులు సాగుతున్నాయి. ప్రభుత్వం తాజాగా మరో రూ.23.22 కోట్లను ఈ ప్రాజెక్టుకు కేటాయించింది. భూసేకరణ పనులను ఇప్పటికే వేగవంతం చేసిన అధికారులు వీలైనంత త్వరగా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఆసిఫాబాద్, రెబ్బెన మండలా ల్లోని 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1977లో నిర్మించిన వట్టివాగు ప్రాజెక్టుకు ప్రత్యేక తెలంగాణలో ప్రభుత్వం నిధులను కేటాయించడంతో జీవం పోసుకుం టోంది. రూ.120 కోట్ల అంచనాతో 1977 ప్రారంభమైన వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణం 1998లో పూర్తయ్యింది. కానీ.. నాణ్యతాలోపం కారణంగా ప్రధాన కాలువతోపాటు, చిన్న కాలవలకు గండ్లు పడడంతో రైతులకు నీరందించలేక పోయింది. రూ.9 కోట్లతో మళ్లీ మరమ్మతులు చేపట్టినా కనీసం స్థాయిలో కూడా సాగునీరు అందించలేని దుస్థితి నెలకొంది. నీరున్నప్పటికీ కాల్వలన్నీ పూడికతో నిండిపోవడంతో ప్రాజెక్టు పూర్తిగా నిరుపయోగంగా మారింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రైతులకు ఉపయోగపడేలా మార్చేందుకు రూ. 3 కోట్లు కేటాయించి మళ్లీ జీవం పోస్తోంది. కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగుపై 2005లో 15 వేల ఎకరాలకు నీరందించేందుకు రూ.125 కోట్లతో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టు నేటికీ అసంపూర్తిగానే ఉంది. క్రస్ట్ గేట్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యింది. కుడి.. ఎడ ప్రధాన కాల్వతోపాటు చిన్న కాల్వల పనులు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ప్రాజెక్టు కాల్వల నిర్మాణ పనులు భూసేకరణ కారణంగా నిలిచిపోయాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసేందుకు రూ. 12 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

ప్రభుత్వం వార్ధా బరజ్‌కు పెద్దపీట వేసింది. జిల్లాలో సుమారు లక్షా 56 వేల ఎకరాలు, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం వార్ధా బారాజ్‌ను నిర్మిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో అధికారులు ఇటీవలే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన పూర్తి నివేదికలు తయారుచేశారు. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 101.75 కోట్లు కేటాయించింది.

వార్ధా నదిపై బరాజ్ నిర్మాణంతో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలోని 11మండలాల్లో దాదాపు 2 లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూర్, చింతలమానెపల్లి, కౌటాల, సిర్పూర్–టీ, దహెగాం మండలాలతోపాటు ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రెబ్బెన, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, తాండూర్ మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందనున్నది.

# కొనసాగుతున్న పనులు!



జగిత్యాల: అయిదేళ్ల క్రితం పురపాలికల ప్రగతి కోసం టీయూఎఫ్ఐడీసీ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. టెండర్ల నిర్వహణలో అక్రమాలు, గుత్తేదార్ల నిర్లక్ష్యం వెరసి అభివృద్ధి కొనసా...గుతూనే ఉంది. పట్టణానికి టీయూఎఫ్ఐడీసీ కింద రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటి వరకు కేవలం రూ.30 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిన రూ.20 కోట్ల పనులు ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. పట్టణం జిల్లాకేంద్రంగా విస్తరించినప్పటికీ ఆస్థాయిలో సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అప్పటి తీర్మానాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు లేవు. చాలావరకు వాటి రూపురేఖలు మార్చడం స్వపక్ష, విపక్ష సభ్యుల మధ్య వివాదానికి కారణమైంది. పట్టణ ప్రధాన సమస్య యావర్‌రోడ్డు విస్తరణకు బల్దియా రూ.3 కోట్లు కేటాయించి పనులు చేపట్టింది. కానీ ప్రభుత్వస్థలాల్లో మినహా ప్రయివేటు భవనాల ప్రాంతాల్లో రహదారి ఇరుకుగానే ఉంది. ధరూరు, మంచినీళ్లబావి వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకానికి రూ.8 కోట్లు కేటాయించారు. పనులు పూర్తయినా డివైడర్లు చిన్నగా ఏర్పాటు చేయడం, రంగుల పేరిట అక్రమాలు చోటుచేసుకోవడంతో ఈ పనులు పెద్ద వివాదాన్నే సృష్టించాయి. చివరకు ఎమ్మెల్యే ప్రభుత్వానికి అక్రమాలపై లేఖ రాయడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. కొత్తబస్టాండు నుంచి గడియారం ఇక్కడి నుంచి లద్దుఖాజా చౌరస్తా వరకు తారురోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తిచేశారు. రహదారి నిర్మాణం తరువాత మిషన్ భగీరథ పనుల కోసం తవ్వకాలు చేపట్టడంతో రోడ్డు చాలావరకు ధ్వంసమైంది. రాజీవ్‌బైపాస్ రహదారి పునర్నిర్మాణానికి రూ.3 కోట్లు కేటాయించారు. 3 ఏళ్లయినా పనులు చేపట్టకపోవడంతో రహదారి పూర్తిగా శిథిలమైంది.గత 2 నెలల క్రితం ఎట్టకేలకు ఈ రోడ్డును నిర్మించారు. పట్టణంలో పలు వార్డుల్లో అంతర్గత రహదారులు, మురుగుకాల్వలు శిథిలావస్థకు చేరాయి. శివారు, విలీన పంచాయతీల్లో రహదారులు కాల్వలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకోసం టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.11 కోట్లు కేటాయించారు.పనులు కొబ్బరికాయ కొట్టే దశలోనే ఉండిపో యాయి. పట్టణంలోని మోతె, కండ్లపల్లి చెరువుల సుందరీకరణకు రూ.2 కోట్లు కేటాయించారు. కానీ ఇప్పటి వరకు 80 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. రూ.1.50 కోటకలతో చేపట్టిన చింతకుంట, మోతె శ్మశానవాటికలు సైతం 80 శాతం మేరకు ప్రగతి సాధించాయి.

# మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి



సోన్, : తెలంగాణ ప్రభుత్వం హరితహారాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేప థ్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు వృద్ధిరేటు గణనీయంగా ఉంది. నిర్మల్ మండలంలోని 20 గ్రామ పంచా యతీల్లో ఇప్పటికే గ్రామ నర్సరీలను ఏర్పాటు చేసి ఒక్కొక్క నర్సరీల్లో 11 వేల మొక్కల చొప్పున పెంచేందుకు కార్యాచరణ రూపొందిం చారు. ఇప్పటికే అన్ని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన అధికారులు పండ్లు, పూల మొక్కలు, డెకరేషన్ మొక్కలు, నీడనిచ్చే మొక్కలు వంటి 9 రకాల వంటి విత్తనాలను నాటారు. అవి మొలకెత్తే దశకు చేరుకున్నాయి. మొక్కలు త్వరగా పెరిగేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. నర్సరీలపై గ్రీన్‌షెడ్డులను ఏర్పా టు చేసి ప్రతి రోజూ ఉదయం, సాయం త్రం వేళ ల్లో నీటితో తడుపుతున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. బ్యాగ్‌ల్లో మొల కెత్తని వాటిని గుర్తించి రెండో దశ కింద విత్తనాలు వేసి వాటిని సంరక్షిస్తున్నారు. ఇందుకోసం ఉపాధి హామీ కూలీలను వినియోగిస్తున్నారు. నర్సరీల నిర్వహణ వల్ల ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరికీ వంద దినాల పని కల్పించాలని ప్రభు త్వం సంకల్పించింది. ఇందులో భాగంగానే ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగియడంతో ఇప్పుడు కూలీలు నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రోడ్ల పక్కన మొక్కలు నాటడం, నాటిన మొక్కలను సంరక్షించడం, నీటిని పోయ డం వంటి పనులకు ఉపయోగించుకుంటున్నా రు. మండలంలోని అక్కాపూర్, చిట్యాల్, వెంగ్వాపేట్, లంగ్డాపూర్, తల్వేద, మేడిపెల్లి, నీలాయి పేట్, రత్నాపూర్‌కాండ్లీ, ముజ్గి, భాగ్యనగర్, న్యూపోచంపాడ్, తదితర గ్రామాల్లో జోరుగా ఉపాధి కూలీలకు నర్సరీల ద్వారా ఉపాధి లభి స్తున్నది. ప్రతి రోజూ అధికారులు నర్సరీలను పరిశీలించి మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు, సలహాలు అందిస్తున్నారు. నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేశాం. విత్తనాలు నాటడంతో మొక్కలు ఇప్పుడిప్పుడే మొలకె త్తుతున్నా యి. రాను న్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రీన్ షెడ్లను ఏర్పాటు చేయిస్తున్నాం. ఉపాధి హామీ కూలీలకు నర్సరీల వల్ల ఉపాధి కల్పిస్తున్నాం. నాటిన మొక్కల్లో 80 శాతం మొలకెత్తేలా చర్యలు తీసుకుంటున్నాం.

# విత్తనాలు కొంటేనే ఎరువులు



పెద్దపల్లి: సాధారణంగా ఒక వినియోగదారుడు తన అవసరానికి ఏం కావాలో వాటినే దుకాణాల్లో కొనుగోలు చేస్తారు. విక్రయదారులు వినియోగదారుని కోరిక మేరకు ఆ వస్తువు ఉంటే ఇవ్వాలి లేదంటే ఇవ్వొద్దు. అయితే ఈ కనీస నిబంధనలను మంథనిలోని ఖానాపూర్ గ్రామంలోని ప్రయివేటు ఎరువులు, విత్తనాల టోకు, చిల్లర వర్తకులు పాటించడం లేదు. ఒక రైతు తనకు కావాల్సిన యూరియా తీసుకోవాలంటే అదనంగా విత్తనాల ప్యాకెట్లు, పురుగుమందు డబ్బాలు కూడా తీసుకోవాలని బలవంతంగా అంటగడుతున్నారు. ఆ వ్యాపారులూ సిండికేట్ కావడంతో ఏం చేయలేక సదరు రైతులు అవసరం లేకు న్నా యూరియా బస్తాతో పాటు అవసరం లేనివి కూడా తీసుకోవాల్సి వచ్చింది. ఇప్పటికే 24 గంటల విద్యుత్తు అరకొరగా సరఫరా అవుతున్న క్రమంలో పంటలు ఎండిపోతున్నాయని బాధపడుతున్న రైతులను మరింత ఇబ్బందికి గురిచేసేలా సదరు వ్యాపారులు వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఆదిరెడ్డితో ప్రస్తావించగా నిబంధనల ప్రకారం రైతులు కోరిన ఎరువులు, విత్తనాలను మాత్రమే వ్యాపారులు విక్రయించాల్సి ఉంటుంది. బలవంతంగా అదనంగా ఎరువులు, విత్తనాల ప్యాకెట్లు వ్యాపారులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. సదరు రైతు వ్యాపారిపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుం టాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీలలోనే కొనుగోలు చేస్తే ఇలాంటి సమస్యలుండవు. కాళేశ్వరం ప్రాజెక్టు వెనుక జలాల వరద ఉద్ధృతి మూలంగా నాకున్న 5 ఎకరాల్లో వరి పంటతో పాటు మోటార్లు కొట్టుకుపోయాయి. ఒక్క రూపాయి నష్టపరిహారం రాలేదు.

# పోడు పోరుకు చరమగీతం పడుతుందా?



అశ్వారావుపేట: నిత్య వివాదంలా మారిన పోడు పోరుకు ఇకనైనా చరమగీతం పడుతుందా అని ఆదివాసీలు కళ్లలో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. 2010లో అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెంలో, 2020లో ములకలపల్లి మాదారంలో గిరిజనులు– అటవీ అధికారులకు తీవ్రస్థాయిలో జరిగిన ఘర్షణ చోటుచేసుకున్నాయి. గత ఏడాది నవంబరులో చంద్రుగొండ మండలం ఎర్రబోడులో అటవీ అధికారి చలమల శ్రీనివాసరావు హత్యోదంతంతో ఈ సమస్య రాష్ట్రవ్యాప్త చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చేపట్టే ఉపశమన చర్యలు నామమాత్రంగా మిగులుతూ ఘర్షణలు ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఫిబ్రవరి ఆఖరుకు హక్కుపత్రాలు పంపిణీ చేయనున్నట్లు

చేసిన ప్రకటనతో గిరిజనుల్లో కొత్త ఆశలు చిగురించాయి. పోడుపోరుకు చరమగీతం పాడుతామంటూ 2021లో ప్రభుత్వం పోడు సాగుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వచ్చిన దరఖాస్తులు, పోడు భూములపై అయిదు నెలల క్రితం సర్వే, గ్రామసభల్లో చర్చలు నిర్వహించారు. గిరిజనుల నుంచి తీసుకున్న పోడు భూముల్లోనూ సర్వే చేయాలని గిరిజనులు, అలా కుదరదంటూ అటవీ అధికారుల వాదాల నడుమ అధికారులు ఏదో రీతిలో సర్వేని మమ అనిపించారు. వచ్చిన దరఖాస్తుల్లో 25శాతం గ్రామసభల్లో తిరస్కరణకు గురవడంతో గిరిజనుల్లో తమ భూమి పోతుందన్న అనుమానాలున్నాయి. 2012లో భద్రాద్రి జిల్లాలో 24,450 మందికి 86,709 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 6,143 మందికి 17861 ఎకరాలకు హక్కు పత్రాలు ఇచ్చారు. గ్రామస్థాయిలో అత్యధిక దరఖాస్తులు ఆమోదం పొందినా, గ్రామసభల్లో సిఫారసు చేసిన వాటిలో మూడొంతులు దరఖాస్తులు జిల్లా స్థాయిలో తిరస్కరణకు గురైనట్టు సమాచారం. దీంతో గిరిజనుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

# వాటాలు కుదరక.. దీపాలు వెలగక..!

## ఇదీ పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పరిస్థితి



హిందూపురం: పట్టణంలో అతి ముఖ్యమైన రహదారి పెనుకొండ రోడ్. దీనిలో మేళాపురంలో తెలుగు తల్లి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిత్యం జనసమ్మర్ధంగా ఉంటుంది. పట్టణ సుందరీకరణలో భాగంగా ఈ రహదారి మీద రూ.40 లక్షల వ్యయంతో ఆధునాతన సెంట్రల్ లైటింగ్ పనులను రెండు నెలల కిందటే పూర్తి చేశారు. డిసెంబర్‌లోనే వాటిని ప్రారంభిస్తామని ప్రకటించినా.. ఇప్పటిదాక అందుకు నోచుకోలేదు. ఫలితంగా ప్రధాన రహదారిపై చీకట్లు తప్పడం లేదు. వీధిదీపాల ఏర్పాటు పనుల్లో బాగా మిగులుతుందని గుర్తించిన కొందరు అధికార పార్టీ నాయకులు సెంట్రల్ లైటింగ్ పనులు చేజిక్కించుకోవడానికి తమ బినామీలతో ఆరు నెలల కిందట టెండర్లు వేయించారు. వారి కన్నా విజయవాడకు చెందిన గుత్తేదారు తక్కువ ధర కోట్ చేయడంతో పనులు ఆయనకు దక్కాయి. పనులు చేసినా.. తరవాత ఇబ్బందులు ఎదురవుతాయని, ఆయన మున్సిపాలిటీలోని కొందరు నాయకులను కలిసి ప్రసన్నం చేసుకొ ని వారి వాటాను ముట్టజెప్పారు. వారు పనుల ప్రారంభానికి పచ్చజెండా ఊపారు. శరవేగంగా పనులు పూర్తి చేశారు. ఇక ప్రారంభమే తరువాయి అనే స్థితికి చేరింది. గుత్తేదారు కొందరికి ఇచ్చి తమకు ఏమీ ఇవ్వలేదని తెలుసుకొన్న మిగిలిన కౌన్సిలర్లు రంగంలోకి దిగారు. ముఖ్య ప్రజాప్రతినిధిని ఆశ్రయించారు. తమ వాటా తమకు ఇస్తేనే సెంట్రల్ లైటింగ్ ప్రారంభించాలని, లేదంటే లేదని వారు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే భారీగా ముట్టజెప్పిన గుత్తేదారు మరోసారి ఇచ్చుకోలేక ఇక్కడికి రావడం లేదని తెలుస్తోంది. పనులు పూర్తి అయ్యాయి. వాటికి విద్యుత్తు సరఫరా చేసే కనెక్షన్ ఇచ్చే పని పెండింగ్‌లో ఉంది. కేబుల్ వేయడానికి రోడ్ కట్టింగ్ కోసం రోడ్లు, భవనాల శాఖకు రూ.2 లక్షలు చెల్లించాం. వారి నుంచి అనుమతి రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే ప్రారంభం చేస్తాం.

# మాతా, శిశు సంరక్షణ ఇదేనా?



పుట్టపర్తి, :పసి పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పురిటి నొప్పులతో వచ్చిన తల్లులు బిడ్డకు జన్మనివ్వకనే మృత్యువాత పడుతున్నారు. మాతా శిశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండేందుకు ప్రభుత్వం అనేక వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నా.. ఫలితాలు వేరుగా ఉంటున్నాయి. గర్భిణిగా నిర్ధారణ జరిగినప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కానీ, సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యులు సిబ్బంది ప్రత్యేక దృష్టి చేయాలని జాతీయ, అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు చేసిన సూచనలు, ప్రభుత్వ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమ లు కావడం లేదు. గతం కంటే మృతి కేసులు తగ్గినట్లు వైద్య, ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చెబుతున్నా.. వాస్తవాలు క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉన్నాయి. ప్రతి తల్లి నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చేందుకు పడే కష్టం వర్ణనాతీతం. అలాంటి అమ్మ సాధారణ ప్రసవానికి నోచుకోలేకపోతోంది. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకుంటే డిశ్చార్జి సమయంలో రూ.5 వేలు ఇవ్వడంతోపాటు తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా బాలింతను వారి ఇళ్లవద్దకే చేరుస్తున్నారు. వాటిపై సరైన అవగాహన లేకపోవడంతో జిల్లాలో ఎవరూ సక్రమంగా వినియోగించుకోవడం లేదు. జిల్లాలో పది నెలల వ్యవధిలో 85 మంది చిన్నారులు, తల్లులు 08 మంది మృత్యువాత పడ్డారు.శ్రీసత్యసాయి జిల్లాలో 2022 ఏప్రిల్ 5 నుంచి 2023 జనవరి 31 వరకు వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2,136 సాధారణ ప్రసవాలు జరుగగా.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 5,647 జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 235 సిజేరియన్ (శస్త్రచికిత్స)లు చేయగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో 4,037 మందికి జరిగాయి. అంటే ఏస్థాయిలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో కడుపు కోసేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవం జరిగే అవకాశం ఉన్నప్పటికీ.. సిజేరియన్లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. జిల్లాలో వైద్యాధికారులు హడావుడిగా సమీక్షలు నిర్వహించడం తప్ప, శస్త్రచికిత్సలను తగ్గించడంలో వారు తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కన్పించడం లేదు. దీంతో చిన్నారులు, తల్లులు మృత్యువాత పడుతు న్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో అప్పుడే పుట్టిన పేదింటి బిడ్డలకు బేబీ కిట్లు అందజేసేవారు. మెత్తటి పరుపులాంటి సంచితోపాటు పౌడర్ డబ్బాలు, సబ్బులు, నూనెలు, తువాళ్లు అందులో ఉండేవి. రెండేళ్ల నుంచి ఈ పథకాన్ని నిలిపివేయడంతో పేదలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శ్రీసత్యసాయి జిల్లాలో మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

# మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు

### - పోలీసుల చర్యలతో ఉద్రిక్తత



ఆత్మకూరు (తాడిమర్రి) : 'గ్రామంలో మట్టి తరలింపుతో ఇళ్లల్లోకి ఊట నీరు చేరుతోంది. సమస్యలు వస్తున్నాయి' అని ప్రశ్నించిన యువకులను తాడిమర్రి పోలీసులు స్టేషన్‌కు తరలించడం ఉద్రిక్తతకు దారి తీసింది. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో రేకులకుంట చెరువులో పదుల సంఖ్యలో పొక్లెయిన్‌లు, టిప్పర్లతో మట్టిని తరలించేందుకు గుంతలను తీస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు వాహనాలను అడ్డుకునేందుకు వెళ్లారు. వాహన చోదకులు ప్రతిఘటించారు. దీంతో మహిళలు, గ్రామస్థులు వచ్చి వెంటనే వాహనాలను వెనక్కి తీసుకెళ్లాలని సూచించారు. కొద్దిసేపు తరువాత పోలీసులు గ్రామానికి చేరుకుని ఈశ్వరయ్య, ప్రతాప్, సంజీవ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆదినారాయణ అనే యువకులను జీపులో ఎక్కించుకుని తాడిమర్రి పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామస్థులు ఆగ్రహించి ఏ తప్పు చేయకుండా తమ వారిని ఎందుకు అరె స్టు చేస్తున్నారని, తమను కుడా పోలీసు స్టేషన్‌లో ఉంచాలని డిమాండు చేశారు. దీంతో గ్రా మంలోని మహిళలు, యువకులు అందరూ స్టేషన్ వద్ద భైఠాయించారు. స్టేషన్‌లో ఉన్న యువకులను ఇళ్లకు పంపిచేంత వరకు ఇక్కడే ఉంటామని భీష్మించి కూర్చున్నారు. దీనిపై ఎస్సై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హిటాచీ వాహన చోదకుడు వెంకటరత్నం ఫిర్యాదు మేరకు యువకులను తీసుకొచ్చామని, కేసు నమోదు చేయలేదని, అన్ని విషయాలు విచారిస్తామని తెలిపారు.

# కదలకపోయినా కాసులే

### చేయని పనికి రూ.కోట్లలో వేతనాలు



చిత్తూరు:ఇంటింటికీ బియ్యం పంపిణీ చేయాల్సిన ఎండీ యూ వాహనం కొన్ని నెలలుగా కదలక అక్కడే ఉంది. బండిపై దుమ్మూధూళి పేరుకు పోయింది. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని బాపూజీ నగరం ఏడో వార్డు సచివాలయం పక్కనే ఇది కదలకుండా పడిఉండటంతో లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదు. చిత్తూరులోని తోటపాళ్యంలో కొద్దికాలంగా కదలకుండా రోడ్డుకే ఈ వాహనం పరిమితమైంది. ఇది నడిచినట్లు చూపి వేతనాలు ఇస్తున్నట్లు సమాచారం. వాహనం కదలకపోవడానికి కారణమేంటి? నడిపించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారో తెలియకపోగా. లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదు. ఇంటి వద్దకే నిత్యావసర సరకుల పంపిణీ పేరుతో ప్రభుత్వం ఎండీయూ(మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చింది.. ఇందులో కొన్ని నెలలుగా ఉన్నచోటు నుంచి అవి కదిలింది లేదు.. వీటి ద్వారా ఇంటి వద్దకు బియ్యం, కందిపప్పు, చక్కెర తదితర నిత్యావసరాలు అందజేసిన దాఖలాలు లేవు.. అయినా వీటికి ప్రతి నెలా బిల్లులు చేస్తున్నారు. ఏం చేయాలి..: మండలానికి బియ్యం కార్డుల సంఖ్య ఆధారంగా ఎండీయూ వాహనాలు కేటాయించారు. ఒక్కో దానికి మూడు, నాలుగు దుకాణాలు కేటాయించారు. అక్కడి నుంచి నిత్యం వస్తువులు వాహనంలో వేసుకుని ఇంటి వద్దకే వెళ్లి ఇంట్లోని ఒకరి వద్ద వేలిముద్రలు తీసుకుని నిత్యావసరాలు అందించాలి. వాహన యజమానితో పాటు మరో మనిషిని ఏర్పాటు చేసుకోవాలి. ఎండీయూ వాహనానికి ప్రతి నెలా రూ.21 వేలు ఇస్తుండగా.. దాని కోసం బ్యాంకులో రుణం తీసుకోవడంతో ప్రతి నెలా రూ.3 వేలు కంతు చెల్లింపునకు పోతోంది. మిగిలిన రూ.18 వేలు యజమాని(ఎండీయూ ఆపరేటర్) బ్యాంకు ఖాతాకు జమవుతుంది. అందులోనే సహాయకుడికి రూ.5 వేలు ఇచ్చుకోవాల్సి ఉంది. అంతా చౌకదుకాణాల్లోనే..: బియ్యం కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికీ చౌకధర దుకాణాల ద్వారా బియ్యం, కందిపప్పు, చక్కెర తదితరాలను కొన్ని దశాబ్దాలుగా అందజేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం బియ్యం మాత్రమే అందిస్తోంది. వీటిని చౌక దుకాణం వద్ద తీసుకెళ్లడానికి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. వీరి కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి ఇంటింటికి పంపిణీ చేస్తామని ప్రకటించింది. చిత్తూరు జిల్లాలో 336 వాహనాలు ఇచ్చారు. నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు వాహనాల్లో ఇంటింటికెళ్లి బియ్యం అందజేయాలి. అయితే జిల్లాలో ఇందుకు భిన్నంగా జరుగుతోంది. ఎండీయూ వాహనాలు కదలకపోవడంతో ఒకటో తేదీ నుంచే లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల బహిరంగంగానే వాహనాలు కదలకుండా వేతనాలు జమ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇవన్నీ కళ్లెదుటే జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### - నిరసనలో పాల్గొన్న నాయకులు



మచిలీపట్నం(గొడుగుపేట), : నూతన విద్యా విధానాన్ని రద్దుచేయాలని విద్యా పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు నాయకులు నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న సమితి జిల్లా కన్వీనర్, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లంకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎవరితో ఎలాంటి సంప్రదిం పులు లేకుండా బలవంతంగా నూతన విద్యావిధానాన్ని అమల్లోకి తెచ్చిందని విమర్శించారు.ఈ విధానం వల్ల ఇప్పటికే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందనీ వెంటనే రద్దు చేయాలని, లేదంటే దశలవారీగా ఉద్యమాన్ని మరింద తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు మాట్లాడుతూ ఈ విధానంతో భవిష్య త్తుల్లో రిజర్వేషన్ లతోపాటు వేల ఉపాధ్యాయ పోస్టులు కూడా రద్దయ్యే అవకాశం ఉంద న్నారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుంపటి రాజేం ద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానానికి ఆమోదం తెలిపి, అవ సరమైన ఉపాధ్యాయులను ఇవ్వలేదన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శేషగిరి, నాయకులు వి.శివరామకృష్ణ. కె.శ్రీనివాస్, సాల్మన్‌రాజు, చంద్రశేఖర్, జయప్రకాష్, రత్నరాజు, హరి తదితరులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వాల తీరును దుయ్యబట్టారు. పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

# పూర్తికాని గ్యాస్ ఆధారిత దహన వాటికల నిర్మాణం



అమరావతి: పట్టణాల్లో శ్మశాన వాటికలకు స్థలాభావ సమస్య.. ఒక్కో వాటిక వద్దకు సగటున రోజుకు ఐదారు శవాలకు తగ్గకుండా దహన సంస్కారాలకు వస్తుండటంతో ఆ ప్రక్రియ ఆలస్యమవుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గ్యాస్ ఆధారిత దహన వాటికలు (క్రిమిటోరియం) నిర్మించుకోవాలని, ఇందుకు 14వ ఆర్థిక సంఘం నిధులను వెచ్చించుకోవాలని మూడేళ్ల క్రితమే సూచించింది. వాటి నిర్మాణాలు ఉమ్మడి గుంటూరులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. కొన్నిచోట్ల కనీసం నిర్మాణాలు ప్రారంభించలేదు. ఆర్థిక సంఘం నిధులను ఆ మధ్య ప్రభుత్వం వెనక్కు తీసుకోవడంతో గుంటూరు, తెనాలి, నరసరావుపేట, చిలకలూరిపేట తదితర పురపాలికల్లో చేపట్టిన పనులే పూర్తికాక మధ్యలో నిలిచిపోయాయి. దీనిపై విమర్శలు రావడంతో తిరిగి వెనక్కు ఇచ్చేసింది. ఆ నిధులతో ఇప్పుడు వాటిని నిర్మించాలని భావిస్తున్నారు. ఆ నిధులు కొన్నిచోట్ల వేరే కార్యక్రమాలకు మళ్లించడంతో పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. గుంటూరులో ఒక్కోచోట రూ.1.10 కోట్లతో పనులు ప్రారంభించాలని అంచనాలు రూపొందించారు. మూడేళ్ల క్రితం కొవిడ్ మహమ్మారితో ఎక్కువ మరణాలు సంభవించడం, అప్పట్లో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గుంటూరు, తెనాలి, నరసరావుపేట వంటి ప్రధాన పట్టణాల్లో కనీసం ఒక్కొక్కటి అయినా క్రిమిటోరియం నిర్మించాలని ఆదేశించగా గుంటూరులో బొంగరాలబీడు శ్మశాన వాటిక, తెనాలిలో ఐతానగర్ శ్మశానవాటిక, నరసరావుపేటలో ప్రకాష్‌నగర్ వద్ద మూడు చోట్ల పనులకు ప్రతిపాదించారు. నరసరావుపేట పట్టణంలో భవనం నిర్మించి వదిలేశారు తప్ప దాని గురించి పట్టించుకోలేదు. చిలకలూరిపేటలో గ్యాస్ ఆధారిత దహనవాటిక మిషన్ ఏర్పాటుకు సంబంధించి పనులు పూర్తికాలేదు. దీనికి సంబంధించిన తొలత ఏఎంజీ పక్కన శ్మశాన వాటికలో దహనవాటికను ఏర్పాటు చేయాలని ఆలోచన చేశారు. అక్కడ స్థలాభావంతో దానిని శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. అక్కడ కూడా గ్యాస్ దహనవాటిక ఏర్పాటుకు శ్లాబ్ పనులు చేశారు. మృతదేహాలను దహనం చేసే మిషనరీ మాత్రం బిగించలేదు. దీంతో ఆసంపూర్తిగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

# అస్తవ్యస్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ



తిరుపతి:ఇంటింటికీ రేషన్ పంపిణీలో కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకనెల ఎండీయూ వాహనం ద్వారా పంపిణీ చేస్తే, మరోనెల చౌకదుకాణానికి వెళ్లి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పదో తేదీ దాటినా రేషన్ అందక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఒక్కో ఎండీయూ ఆపరేటరు రోజుకు 100 నుంచి 120 కార్డుదారుల చొప్పున రేషన్ అందజేయాలి. వీరికి నెలకు రూ.10వేల వేతనం ఇస్తున్నారు. కొన్నిచోట్ల ఎండీయూ ఆపరేటర్ల కొరత కారణంగా కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. జిల్లా కేంద్రమైన తిరుపతి అర్బన్ పరిధిలో నలుగురు, గ్రామీణ మండలంలో పదిమంది ఆపరేటర్ల కొరత ఉంది. దీంతో ఆయా వార్డు పరిధిలోని కార్డుదారులు రేషన్ కోసం చౌకదుకాణానికి వెళితే సంబంధిత వార్డు వాలంటీర్ లేనిదే రేషన్ ఇవ్వమని డీలర్లు చెప్పడంతో నిరాశ చెందుతున్నారు. ఎండీయూ వాహనంలోని తూకం యంత్రం పనిచేయకపోవడంతో తిరుపతి అర్బన్ మండలం లక్ష్మీపురంలో ఈనెల చౌకదుకాణంలో బియ్యం పొందాలని వాలంటీరు సూచించారు. కెనడినగర్‌లోని చౌకదుకాణానికి వెళ్తే బియ్యం, అరకేజీ చక్కెరతో సరిపెట్టారు. ఎండీయూ వాహనం రాకపోవడం, వాలంటీరు నుంచి సరైన సమాచారం లేక జీవకోన సత్యనారాయణపురం చౌకదుకాణానికి కార్డుదారులు క్యూ కట్టారు. జిల్లా కేంద్రంలోనే ఇలా ఉంటే.. జిల్లాలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతినెలా 250 టన్నుల నుంచి 300 టన్నుల కందిపప్పు గోదాములో నిల్వ ఉంటుంది. అయినా కొందరు డీలర్లే తీసుకెళ్తున్నారు. మార్కెట్‌లో రూ.110 నుంచి రూ.130 వరకు ఉన్న కందిపప్పును రాయితీ కింద రూ.66కే ప్రభుత్వం అందజేస్తున్నప్పుడు వాటిని డీలర్లు చౌకదుకాణాల ద్వారా అందించకపోవడంపై విమర్శలున్నాయి. ఎండీయూ ఆపరేటర్ల నియామకాలపై ఎంపీడీవో, తహసీల్దార్లతో చర్చించాం. త్వరలోనే కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం. కందిపప్పు పౌరసరఫరాల గోడౌన్‌లో అవసరమైన మేరకు నిల్వ ఉంది. డీలర్లకు కమిషన్ కూడా చెల్లించాం. కొన్నిచోట్ల కందిపప్పు ఇవ్వడం లేదన్న ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయి. సరఫరా చేసే విధంగా డీలర్లకు ఆదేశాలు ఇస్తాం.

# స్వర్ణాల చెరువు ఆక్రమణల దరువు



నెల్లూరు: జిల్లాలోనే స్వర్ణాల చెరువు ప్రసిద్ధి గాంచింది. దాదాపు 3,500 ఎకరాల విస్తీర్ణం, 0.70 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. 12 వేల ఎకరాలకు సాగునీరు, నెల్లూరు నగరానికి తాగునీరు అందిస్తోంది. ఇలాంటి కీలక నీటివనరుపై కొందరు అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. కొన్నేళ్ల నుంచి ఆక్రమిస్తున్నారు. వందల ఎకరాలను పూడ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. దాంతో దాని రూపురేఖలే మారిపోతున్నాయి. కొండ్లపూడి ప్రాంతంలో కొందరు పొలాలుగా మార్చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చెరువు కనుమరుగయ్యే ప్రమాదముంది. ఫలితంగా సాగునీటి ఇబ్బందులతో పాటు నగరవాసులకు తాగునీటి ఎద్దడి నెలకొనే ముప్పు పొంచి ఉంది. ఈ చెరువులో నిర్మించిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి నగరంలోని చాలా ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతోంది. భవిష్యత్తులో తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రస్తుతం సర్ణాల చెరువును యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. భవన నిర్మాణ వ్యర్థాలు, గ్రావెల్, మట్టి తోలి చెరువును పూడ్చేస్తున్నారు. ఎలాంటి పట్టా లేకుండా.. 12 అంకణాల స్థలం రూ.3 లక్షలు చొప్పున నిరుపేదలకు బేరం పెడుతున్నారు. తక్కువ ధరకు స్థలం దొరుకుతుండటంతో కొందరు పేద, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేసి నిర్మాణాలు చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ, నగరపాలక సంస్థ, ఇరిగేషన్ శాఖల అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఎవరైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే అధికార పార్టీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారు. పొదలకూరురోడ్డు లేక్‌వ్యూకాలనీ 11, 13వ వీధుల్లో స్వర్ణాల చెరువును కొందరు ఆక్రమించి విక్రయానికి పెట్టారు. దీనిపై గత సోమవారం కొందరు స్థానికులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబుకు ఫిర్యాదు చేయగా.. ఓ నాయకుడు ఫోన్ చేసి వారిని బెదిరించినట్లు సమాచారం.

# అధికారుల నిర్లక్ష్యం.. పేదలకు శాపం



పుంగనూరు: నాటి అధికారుల నిర్లక్ష్యం, పేదల స్వార్థంతో నిర్మించుకున్న ఇళ్లను పురపాలక అధికారులు అభివృద్ధి పనుల పేరిట తొలగించడంతో పేదలకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్ఎస్‌పేటలో బీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో పుంగమ్మ చెరువు సరిహద్దులోని పోరంబోకు భూమిలో 14 గృహాల వారు దశాబ్దాల కిందట ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. వీరు రోజువారీ కూలీలు. వారిని అప్పట్లో ఇళ్ల నిర్మాణాలు చేయరాదని అధికారులు అడ్డుకోకపోగా వీధి దీపాలు, కుళాయిలు, రోడ్లు, విద్యుత్తు వసతి కల్పించారు. ఆరుబయటే నివాసం.. నాటి నుంచి నేటి వరకు అక్రమ కట్టడాలపై నోటీసులు ఇవ్వలేదు. పట్టాలు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న వారికి వాకింగ్ ట్రాక్ పనులు ఆందోళనకు గురిచేశాయి. 40 ఏళ్ల తర్వాత గృహాలను ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తే ఎక్కడ తలదాచుకోవాలని, నాలుగైదు రోజులు గడువిచ్చింటే వంటపాత్రలు, నిత్యావసరాలు తరలించుకొనేవారమని బాధితులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఉన్నపళంగా గృహాలను తొగించడంతో బాధితులు ఆరుబయటే జీవనం సాగిస్తున్నారు.

# లక్షలు వెచ్చించినా.. దక్కని ప్రయోజనం



కోనరావుపేట: రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు సేకరించేం దుకు ఉప మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా లక్షలాది రూపాయలు వెచ్చించి మార్కెట్ యార్డులో వసతుల కల్పనకు చర్యలు చేపట్టింది. అన్నదాతలు ధాన్యం ఆరబోసుకోవడానికి, పంట ఉత్పత్తులను విక్రయించే వరకు నిల్వ చేసుకునేలా సౌకర్యంగా కట్టారు. రైతులకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేశారు. అయితే నిధులు చాలక మౌలిక వసతుల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కోనరావుపేట మండలం నిజామాబాద్‌లోని ఉప మార్కెట్ యార్డు నిర్వహణ వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో కొనసాగుతోంది. గ్రామాన్ని ఆనుకుని ప్రధాన రోడ్డు పక్కన రైతులు కొనుగోలు చేసిన సుమారు 5 ఎకరాల భూ విస్తీర్ణంలో ఉప మార్కెట్ యార్డు అభివృద్ధికి 2018లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిధులు రూ.30 లక్షలను ప్రభుత్వం కేటాయించింది. నిధులతో రైతులకు విశ్రాంతి గది, ప్లాట్‌ఫాంతో కూడిన రేకుల షెడ్డు, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. నిధుల లేమితో ప్రహరీ, మరుగుదొడ్లు, ముఖద్వారం నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయి. తాగు నీటి సరఫరా లేదు. విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురికావడంతో అంధకారం నెలకొంది. మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం మత్తులో ఖాళీ సీసాలను పగులగొట్టి అక్కడే పడేస్తుండటంతో ప్రమాదకరంగా ఉంటున్నాయి. అన్నదాతలు వ్యవసాయ క్షేత్రాల నుంచి తీసుకొచ్చిన ధాన్యం ఆరబోయడానికి చదునుగా లేక అవస్థలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే సమయంలో రైతులే శుభ్రం చేసుకొని ఉపయోగిస్తున్నారు. తరవాత నిరుపయోగంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణం మధ్యలో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుతున్నారు. అసంపూర్తిగా నిలిచిన నిర్మాణాలతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రూ.లక్షలు వెచ్చించినా రైతులకు ఆశించిన స్థాయిలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖద్వారం, ప్రహరీ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో శునకాలు, పశువులు తిరుగుతున్నాయి. రైతులకు, ధాన్యానికి రక్షణ లేకుండా పోయింది. మండలంలో ఏకైక మార్కెట్ యార్డు ఇది. భారీ లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ యార్డు సేవలు ప్రజలకు అందని పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకులు స్పందించి అసంపూర్తిగా నిలిచిన నిర్మాణాలను పూర్తి చేస్తే రైతులకు ఉపయోగపడుతుంది. నిధుల లేమితో ఉప మార్కెట్ యార్డులో అర్ధంతరంగా పనులు నిలిచిపోయాయి. వాటిని పూర్తి చేయడానికి నిధులు మంజూరుకు పాలకవర్గం తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. నిధులు రాగానే పనులు పూర్తి చేయిస్తాం. విద్యుత్తు దీపాలు బాగు చేయించి ముఖద్వారం గేటు ఏర్పాటు చేయించి రైతులకు మెరుగైన సేవలు అందించేలా నిరంతరం కృషి చేస్తాం.

## వరివైపే రైతన్న చూపు..

# జలాశయాల్లో పుష్కలంగా నీరు..



నిజామాబాద్ జిల్లాలో గత ఏడాది యాసంగితో పోలిస్తే ఈ సారి సాగు విస్తీర్ణం పెరిగింది. సమృద్ధిగా వర్షాలు కురవడంతో జలాశయాలు, చెరువులు, కుంటలు జలకళను సంతరించు కున్నాయి. భూగర్భ జల మట్టాలు సైతం పెరిగాయి. నీటి లభ్యత పుష్కలంగా ఉండడంతో అన్నదాతలు వరి వైపే మొగ్గు చూపారు. గత యాసంగిలో 3,46,672 ఎకరాల్లో వరిసాగు కాగా, ఈ ఏడాది 3,90,269 ఎకరాల్లో వరి పండిస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే సుమారు 43 వేల ఎకరాల్లో అధికంగా సాగు చేశారు. వరితోపాటు మక్కజొన్న, శనగ పంటల సాగు సైతం పెరిగింది. ఆరుతడి పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించినప్పటికీ అన్నదాతలు సంప్రదాయ పంటల వైపే మొగ్గు చూపారు. రాష్ట్ర ప్రభుత్వమే గ్రామగామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరించడంతోపాటు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుండడంతో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఆరుతడి పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గత యాసంగితో పోలిస్తే ఈ సీజన్‌లో నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు వరి, మక్కజొన్న, శనగను పెద్దమొత్తంలో సాగు చేస్తున్నారు. మరోవైపు కొంత మంది మాత్రమే ఆరుతడి పంటలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కల్పించినా రైతులు వరి పైపే మొగ్గు చూపుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది యాసంగిలో అన్నిరకాల పంటలు కలిపి మొత్తం 4,96,279 ఎకరాలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేయగా, ఇప్పటి వరకు 4,81,426 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. గతేడాది యాసంగిలో 4,71,542 ఎకరాల్లో పంటలు సాగు కాగా, ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 4,81,426 ఎలకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. గత యాసంగితో పోలిస్తే సుమారు పదివేల ఎకరాల్లో అధికంగా పంటలు సాగయ్యాయి. వర్షాలు సమృద్ధిగా కురవడంతో జలాశయాలు, చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయి. దీంతో వరి, మక్కజొన్న పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టుల నుంచి పంటలకు సాగునీరు విడుదల కావడంతో పంటలు కళకళలాడుతున్నాయి. వరి, మక్కజొన్న, శనగ పంటలకు డిమాండ్ పెరగడంతో మార్కెట్‌లో మంచి ధర వస్తున్నది. దీంతో రైతులు ఇవే పంటలను సాగు చేస్తున్నారు. గతేడాది యాసంగితో పోలిస్తే ఈ ఏడాది ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి కనబర్చడం లేదు. తద్వారా ఆరుతడి పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. జొన్న, పప్పుదినుసులు, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వుల సాగు తగ్గిపోయింది. మార్కెట్‌లో ఆరుతడి పంటల ధరలు నిలకడగా లేకపోవడం కూడా పంటలు సాగు చేయకపోవడానికి కారణమని చెప్పవచ్చు. అలవాటుగా సులభంగా చేతికొచ్చే వరి, మక్కజొన్న పంటలు సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపుతున్నారు. వరి పంట గతేడాదితో పోలిస్తే ఎక్కువ సాగైంది. ఈ ఏడాది యాసంగిలో 3,67,739 ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేయగా, ఇప్పటివరకు 3,90,269 ఎకరాల్లో పంటలను వేశారు. అంచనా కన్నా దాదాపు 22వేల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం పెరిగింది. మక్కజొన్న గతేడాది 12,493 ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఏడాది 26,781 ఎకరాలకు పెరిగింది. ఈసారి 19,745 ఎకరాల్లో మక్కజొన సాగువుతుందని అంచనా వేయగా ఏడు వేల ఎకరాల్లో అధికంగా సాగయ్యింది.

# ఖాళీలతో సతమతం.. సమస్యలు యథాతథం

### - బల్దియాను వేధిస్తున్న సిబ్బంది కొరత



ఆదిలాబాద్ : "జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఓ వ్యక్తి మురుగు కాలువపై ప్రహరీ నిర్మించాడు. పక్కనున్న వారు బల్దియా అధికారులకు ఫిర్యాదు చేయగా రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీశారు కానీ.. ఇప్పటిదాకా ఫిర్యాదు వచ్చిన ప్రాంతానికి వెళ్లి చూడలేదు. ఇలా రోజూ ఏదో ఒక వార్డులో ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి. సిబ్బంది కొరత అని చెప్పి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు" బీటీ, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ఏ ఒక్క ఇంజినీరు అందుబాటులో ఉండటం లేదని కౌన్సిలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది బల్దియాలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఒక ఉదాహరణ మాత్రమే. ఖాళీల కారణంగా సకాలంలో పౌరసేవలు అందక, సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బల్దియా కార్యాలయంలోని పరిపాలన విభాగం, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, అకౌంట్స్, రెవెన్యూ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య కంటే ఖాళీలే అధికంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అవుట్ సోర్సింగ్ సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన ఇంజినీరింగ్ విభాగంలో సిబ్బంది కొరతతో తీవ్ర ప్రభావం పడుతోంది. కోట్లాది విలువ చేసే పనులు సంబంధిత అధికారి కనుసన్నల్లోనే జరగాల్సి ఉంటుంది. ఇలా రోజూ ఏదో ఒక వార్డులో ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి. సిబ్బంది కొరత అని చెప్పి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు" ఇది బల్దియాలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఒక ఉదాహరణ మాత్రమే. బీటీ, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ఏ ఒక్క ఇంజినీరు అందుబాటులో ఉండటం లేదని కౌన్సిలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఫలితంగా నాణ్యత విషయంలో గుత్తేదారు చేసిందే చెల్లుతోందని వాపోతున్నారు. రెవెన్యూ విభాగంలో ఆస్తి పన్ను మదింపు, మ్యుటేషన్లు, పన్నుల స్వీకరణ, ఇంటి నెంబర్లు తదితర పనులు ఆశించిన వేగవంతంగా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటీవల టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నియామక ప్రకటనల్లో వార్డు ఆఫీసర్లు, ఇంజినీర్ల పోస్టులున్నాయి. అయితే వాటితో అన్ని విభాగాల్లో పూర్తిస్థాయిలో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశాలు లేవు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న అరకొర సిబ్బందితోనే నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొంది.

# రహదారులకు మహర్దశ



కరీంనగర్:కరీంనగర్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులు, వర్షాలకు కొట్టుకుపోయిన వంతెనల మరమ్మతులకు రహదారుల, భవనాల శాఖ సుమారు రూ.18 కోట్ల నిధులు కేటాయించింది. కొన్ని పనులు టెండర్ల దశలో, మరికొన్ని పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే వాటిని చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. అవసరమైనచోట కొత్తగా తారు వేస్తారు. దెబ్బతిన్న వంతెనలను బాగు చేయడం, వాటిపై శ్లాబులు వేయడం వంటివి చేపడతారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారుల పరిధిలో పనులకు మాత్రం రూ.12.60 కోట్లు మంజూరు చేశారు. వీటికి సంబంధించి టెండర్లు పూర్తయ్యినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొత్తపల్లి నుంచి రాణిపూర్ రహదారికి రూ.48 లక్షలు, బావుపేట–ఖాజీపూర్ రహదారితోపాటు వంతెన పనులకు రూ.2.65 కోట్లు, రాయపట్నం–కోదాడ వెళ్లే రోడ్డులో కరీంనగర్ అపోలో రీచ్ తీగలగుట్టపల్లి వరకు, వల్లంపహాడ్‌వంతెన నుంచి ప్రతిమ కళాశాల వైపు వెళ్లు దారి మరమ్మతులకు రూ.2.94 కోట్లు, ప్రతిమ కళాశాల సమీపంలో పెట్రోల్‌బంకు దగ్గర వంతెన నిర్మాణ పనులలో రెండు శ్లాబులు పూర్తి చేయడానికి రూ.68 లక్షలు, చామనపల్లి వంతెన నిర్మాణంలో మిగిలిపోయిన శ్లాబు నిర్మాణంతోపాటు అప్రోచ్ రోడ్ల పనులకు రూ.3.15 కోట్లు, కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని మూడు రహదారులను మరమ్మతు చేయడానికి ముందుగా పైపులైన్ల లీకేజీలను సరి చేయాల్సి ఉంటుంది. ఇందుకుగాను మొత్తం రూ.5.41 కోట్లు విడుదల చేశారు. వీటి టెండర్లు ఒప్పంద దశలో ఉన్నట్లు సహాయ ఇంజినీర్ లక్ష్మణ్‌రావు తెలిపారు. కోర్టు చౌరస్తా నుంచి అపోలో రీచ్ వరకు కలిపే రహదారికి రూ.2.12 కోట్లు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నుంచి నాకా చౌరస్తా వరకు రూ.1.35 కోట్లు. నాకా చౌరస్తా నుంచి కరీంనగర్ వెంకటాపూర్ వరకు మరమ్మతులు చేసేందుకు రూ.1.94 కోట్ల నిధులు కేటాయించారు.

# మంథని, గోదావరిఖని ప్రాంతాల్లో వరుస చోరీలు



పెద్దపల్లి: శుభకార్యాలు జోరందుకోవడంతో ఇళ్లకు తాళాలు వేసి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. ఇదే అదనుగా చోరులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. మంథని, గోదావరిఖని ప్రాంతాల్లో దాదాపు పదుల సంఖ్యలో వరుస చోరీలు జరగడంతో ప్రజలకు కంటి మీద కునుకు కరవైంది. మంథని పట్టణంలో తాళం వేసిన ఇళ్లతో పాటు గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్తు నియంత్రికలను దొంగిలిస్తున్నారు. గోదావరిఖనిలో సింగరేణి కార్మికుల క్వార్టర్‌లను లక్ష్యంగా చేసుకుని ఇంటి తలుపులు పగులగొట్టి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటి వరకు గోదావరిఖని ప్రాంతంలో జరిగిన దొంగతనాలు తెలిసిన వారి పనిగా పోలీసులు అనుమానిస్తుండగా మంథనిలో జరిగినవి మాత్రం ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల పనిగా భావిస్తూ ఆ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ వరస దొంగతనాలు జరిగి వారం దాటుతున్నా పోలీసులు ఒక్క దొంగను పట్టుకోలేకపో యారు. రోజుల తరబడి తాళం వేసి ఉండే ఇళ్లు, ఊరికి వెళ్లిన సమాచారాన్ని స్థానికంగా ఉండే పాత నేరస్థులతో తెలుసుకుని రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతు న్నారు. ఎక్లాస్‌పూర్ అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద ఎలాంటి తనిఖీ లేకపోవడంతో యథేచ్ఛగా అన్నీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పోలీసులు ఇలాంటి చెక్‌పోస్ట్‌ల వద్ద రాత్రివేళల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. గుంజపడుగు నుంచి సుందిళ్ల బ్యారేజీ గుండా వయా ఆదిలాబాద్, మహారాష్ట్రలకు వెళ్లేందుకు సులభంగా రహదారి సౌకర్యాలుండంతో అంతర్‌రాష్ట్ర దొంగలు సమీప ప్రాంతాలపై రెక్కీ పెంచుకుని చోరీ చేసి గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దులు దాటేస్తున్నారు. దొంగల పనిగా భావిస్తూ ఆ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ వరస దొంగతనాలు జరిగి వారం దాటుతున్నా పోలీసులు ఒక్క దొంగను పట్టుకోలేకపో యారు. రోజుల తరబడి తాళం వేసి ఉండే ఇళ్లు, ఊరికి వెళ్లిన సమాచారాన్ని స్థానికంగా ఉండే పాత నేరస్థులతో తెలుసుకుని రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతు న్నారు. ఎక్లాస్‌పూర్ అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద ఇక్కడ నిఘా లేదు. మంథని టౌన్‌లో 25, గుంజపడుగులో 12, ఎక్లాస్‌పూర్‌లో 8, నాగారంలో 5, ఇలా ప్రతి గ్రామంలో 4 నుంచి 5 నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం, మధ్యాహ్న వేళల్లో బాగానే పనిచేస్తున్నప్పటికీ రాత్రి వేళల్లో వీడియో సరిగా చిత్రీకరిం చకపోవడంతో దొంగల గుర్తింపు పోలీసులకు కష్టసాధ్యంగా మారింది. కొన్ని నిర్వహణ లేక పనిచేయడం లేదు.

# మిరప పంట.. ఉపాధి బాట



చెన్నూరు పట్టణం, : చెన్నూరు పట్టణంలోని గోదావరి రోడ్డు ప్రాంతంలో మిరప పంటను సాగు చేసిన పలువురు రైతులు ప్రస్తుతం కాయలు సేకరిస్తున్నారు. మిర్చి అత్యంత ఖరీదైన పంట కావడంతో ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా కూలీలను దిగుమతి చేసుకొని మిరప కాయలను ఏరిపిస్తున్నారు. నెన్నెల, కోటపల్లి, వేమనపల్లి మండలాల్లోని ఖర్జి, మైలారం, పంకిడిసోమారం, బద్దంపల్లి గ్రామాలతో పాటు మహారాష్ట్రలోని జిమ్మలమడుగు నుంచి సుమారు 400 మంది కూలీలు నెలరోజుల క్రితం కుటుంబసమేతంగా చెన్నూరుకు వచ్చారు. వారంతగా మిరప చేన్లలోనే ప్రత్యేక గుడారాలు ఏర్పాటు చేసుకొని పిల్లాపాపలతో నివాసముంటున్నారు. చెన్నూరు ప్రాంతంలో కూలీల కొరత ఉండటంతో మిర్చి సాగు చేసే రైతులు ఏటా కూలీల కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. ఏటా తమకు వచ్చే కూలీలకు ముందుగానే డబ్బులను చెల్లిస్తారు. వర్షాకాలంలోనే వారికి డబ్బులను బయానా ముట్టజెప్పుతారు. దీంతో కూలీలు మిరపకాయలు సేకరించే దశలో వస్తారు. ప్రస్తుతం మిరపకాయలు సేకరిస్తుండటంతో కూలీలు కుటుంబ సమేతంగా వచ్చి చేన్ల వద్దనే గుడారాలను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. కొన్ని వసతులను రైతులే కూలీలకు కల్పిస్తారు. ఒక్కో కూలీకి రూ.300 రోజువారి కూలీ చెల్లిస్తున్నారు. చేనులో సేకరించిన మిరపకాయలను కుప్పలుగా పోసి నేలపై ఆరబెడుతున్నారు. వారంతగా మిరప చేన్లలోనే ప్రత్యేక గుడారాలు ఏర్పాటు చేసుకొని పిల్లాపాపలతో నివాసముంటున్నారు. చెన్నూరు ప్రాంతంలో కూలీల కొరత ఉండటంతో మిర్చి సాగు చేసే రైతులు ఏటా కూలీల కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. ఏటా తమకు వచ్చే కూలీలకు ముందుగానే డబ్బులను చెల్లిస్తారు. వర్షాకాలంలోనే వారికి డబ్బులను బయానా ముట్టజెప్పుతారు. ఆకస్మాత్తుగా వర్షం కురిసినా మిర్చి చెడిపోకుండా ఉండేందుకు రైతులు ఇసుక వేస్తున్నారు. కూలీలు ఆరబెట్టిన తీరుచూస్తే భూమికి ఎర్రటి రంగేసినట్లు కన్పిస్తోంది. తమ గ్రామాల్లో పత్తి సేకరణ ముగిసిన తర్వాత ఇక్కడి వచ్చి చేన్లలో కాయలు సేకరిస్తున్నామని కూలీలు పేర్కొంటున్నారు.

# అత్యధిక విస్తీర్ణంలో వరి పంట సాగు

ఎల్లారెడ్డిపేట: జిల్లాలో యాసంగి సీజన్‌లో అత్యధిక విస్తీర్ణంలో రైతులు వరి పంటను సాగు చేశారు. ప్రస్తుతం వరిపైరు పొట్టదశకు చేరుకుంటున్న తరుణంలో సాగునీటి వినియోగం భారీగా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుత్తు మోటార్లను నిరంతరంగా నడపడం వల్ల భూగర్భజల మట్టాలు పడిపోతున్నాయి. డిసెంబరులో సగటున 5.27 మీటర్ల లోతులో ఉన్న జలాలు జనవరికి 6.43 మీటర్లకు చేరుకొన్నాయి. నెల రోజుల్లోనే సగటున 1.16 మీటర్లకు తగ్గిపోయాయి. ఇబ్బడిముబ్బడిగా వినియోగిస్తే చి'వరి'కి సాగునీరు అందని పరిస్థితులు ఉత్పన్నమయ్యే పరిస్థితులున్నాయి. నీటి వృథాతో మున్ముందు కష్టాలు ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది. మెట్ట ప్రాంతమైన జిల్లాలో వ్యవసాయానికి బోరుబావులు, బావులే ప్రధాన ఆధారంగా నిలుస్తున్నాయి. 47,568 బోరుబావులు, బావుల ద్వారా సుమారు 35,212 హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుంది. చెరువులు, కుంటల కింద దాదాపుగా 15,175 హెక్టార్లు మాత్రమే సాగులోకి రావడాన్ని బట్టి చూస్తే బోర్లు, బావుల ప్రాధాన్యత తెలిసిపోతుంది. వీటికి తోడు రాజరాజేశ్వర, అన్నపూర్ణ, ఎగువమానేరు, మూలవాగు ప్రాజెక్టులతోపాటు 625 చెరువులు సాగుకు అండగా ఉంటున్నాయి. జిల్లాలో కఠిన శిలలు విస్తరించడం వల్ల వర్షాలకు భూగర్భజలాలు పైకిరావడం, వినియోగిస్తున్న కొద్దీ త్వరగా పడిపోవడం తరచూ పునరావృతం అవుతుంది. జిల్లాలో వానాకాలంలో భారీగా కురిసిన వర్షాలకు నీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. సాగునీరు సమృద్ధిగా లభించడంతో రైతులు వరిసాగు వైపు మొగ్గు చూపారు. జిల్లాలో యాసంగిలో మొత్తం 1,72,465 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవగా అందులో వరిని అత్యధికంగా 1,70,451 ఎకరాల విస్తీర్ణంలో వేశారు. 744 ఎకరాల్లో మొక్కజొన్న, 88 ఎకరాల్లో గోధుమ, 64 ఎకరాల్లో వేరుసెనగ, 152 ఎకరాల్లో నువ్వు, 304 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 375 ఎకరాల్లో శనగ, 287 ఎకరాల్లో ఇతర పంటలను రైతులు సాగు చేశారు. యాసంగిలో అన్ని మండలాల్లోనూ వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అందుకు అనుగుణంగా సాగు నీటి వినియోగం తారాస్థాయికి చేరింది. వ్యవసాయ విద్యుత్తు మోటార్లను నిరంతరంగా నడపడం వల్ల భూగర్భజల మట్టాలు లోతుకు వెళ్లిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో నీరు ఎక్కువగా ఉన్నప్పటికీ వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, గంభీరావుపేట తదితర మండలాల్లోని కొన్ని గ్రామాల్లో బోరుబావులు, బావుల్లో నుంచి జలధార క్రమంగా తగ్గిపోతోంది. ప్రస్తుతం వీర్నపల్లి మండలంలో అత్యధికంగా 10.19 మీటర్ల లోతులో ఉండగా, అత్యల్పంగా వేములవాడ గ్రామీణంలో 3.80 మీటర్ల లోతులో లభిస్తున్నాయి. గత సంవత్సరం జనవరిలో సగటున 5.16 మీటర్లలో ఉండగా అదే సంవత్సరం డిసెంబరులో 5.27 మీటర్ల లోతుకు చేరుకున్నాయి. అవసరానికి మించి నీటిని తోడేస్తుండటంతో నెలకు సగటున మీటరు లోతుకు



భూగర్భజల మట్టాలు పడిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే యాసంగి పంటలకు తీవ్ర నీటి కొరత ఎదురయ్యే పరిస్థితులు ఏర్పడను న్నాయి. వరిని మూసధోరణిలో వేయడం వల్ల అత్యధికంగా నీటిని వాడుతున్నారు. అందులోనూ సాగునీటి యాజమాన్య పద్ధతులు పాటించడం లేదు. అవసరానికి మించి నీటిని వినియోగించడం పరిపాటిగా మారింది. ఆరుతడి పంటలపై రైతులు మొగ్గు చూపడం లేదు. వరి జీవితకాలం125 నుంచి 135 రోజులు. ఎకరా విస్తీర్ణంలో వరి సాగు చేస్తే 1,250 మిల్లీమీటర్ల నీరు అవసరమవుతుంది. వరిపైరు పొట్టదశ, ఈనే దశలో మాత్రమే పొలానికి ఎక్కువగా నీటిని అందించాలి. దీనిపై అవగాహన లేక రైతులు సాగు నీటిని భారీగా వినియోగిస్తున్నారు. పొలాన్ని ఆరబెడుతూ నీటిని అందిస్తే పిలకలు ఎక్కువగా వస్తాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు

## కంకర క్రషర్లు..కాలుష్య కేంద్రాలు!

ఖాజీపల్లి :అధిక లోడు వాహనాలతో రహదారులు శిథిలమవడం, క్రషర్ల దుమ్ము, ధూళి, రాతి పొడి.. ఇళ్లు, పంట పొలాలపైకి చేరుతుండటంతో జనాలు ఆందోళన చెందుతున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా చోదకులు కంకర, రాతి పొడిని తరలిస్తుండటమూ సమస్యగా మారింది. కంకర క్వారీల కారణంతో అందోలు, పుల్కల్, చౌటకూరు మండలాల్లోని పలు గ్రామాల రహదారులు గుంతలమయంగా మారాయి. అందోలు మండలం సంగుపేట శివారులో, చౌటకూరు మండలం శివ్వంపేట, పుల్కల్ కూడలికి సమీపంలో క్వారీలు నిర్వహిస్తున్నారు. వీటి నుంచి నిత్యం పదులు సంఖ్యలో అధిక లోడు టిప్పర్లు ప్రధాన రదారులపై వెళుతున్నాయి. అంగడిపేట, ఎస్.ఇటిక్యాల, సంగుపేట, మాసానిపల్లి, పోతిరెడ్డిపల్లి, గొంగ్లూర్ తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దారులు అధ్వానంగా మారడంతో రాకపోకలు సాగించడానికి వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కంది మండలంలో ఎర్దనూరు, ఎర్దనూరు తండా, బ్యాతోల్ తండా, బేగంపేట తండా సమీపంలో కంకర క్రషర్లు ఉన్నాయి. తండాలకు సమీపంలోనే వీటిని నిర్వహిస్తుండంతో క్రషర్ల దుమ్ము, రాతిపొడి ఇళ్లపై, పంట పొలాలపై పడుతోంది. పంటలు బెబ్బతింటున్నాయి. ప్రజలు శ్వాసకోశ సమస్యల బారిన పడుతున్నారు. రాతిపొడి తరలింపు సమయంలో చోదకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. దీంతో దుమ్ము, పొడి ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారిపై పడుతోంది. పలుసార్లు ఆయా తండాల ప్రజలు ఆందోళనలు చేసినా.. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు లేవు.

# వాయు కాలుష్యమే కారణం

## ప్రపంచ మరణాలపై నిపుణుల నివేదిక

### ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

### పసిపిల్లల పరిస్థితి మరింత దయనీయం

పాట్నా : దేశంలోని పలు ప్రాంతాలలో వీస్తున్న వడగాలుల కారణంగా వాయు కాలుష్యం పెరుగుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖాట్మండుకు చెందిన నిపుణుల బృందం నిర్వహించిన అధ్య యనం ప్రకారం ప్రపంచంలోని మరణాలకు కోవిడ్ కంటే వా యు కాలుష్యమే ఎక్కువ కారణమవుతోంది. భారత్‌లోనే కాకుండా పలు దేశాలలో కూడా ఇదే పరిస్థితి కన్పిస్తోంది. బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్‌తో పాటు దేశంలోని కొన్ని ప్రాంతాలలో వీస్తున్న వడగాలు లు...దాని ద్వారా పెరుగుతున్న వాయు కాలుష్యం నిరుపేదలు, కార్మికు లకు ప్రాణసంకటంగా మారుతోంది. ముఖ్యంగా నెలలు నిండని పసిపి ల్లలు శ్వాసకోశ సమస్యలతో విలవిల్లాడుతున్నారు. వీటితో పాటు గుండె జబ్బులు, ఇతర అనారోగ్యాలతో దినదినగండంగా కాలం గడుపుతున్నారు. ముఖ్యంగా నిరుపేదలే ఎక్కువగా వీటి బారిన పడుతున్నారని నిపుణుల అధ్యయన నివేదిక తెలిపింది. 'ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకూ కోవిడ్‌తో మరణించిన వారి కంటే వాయు కాలుష్యంతో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యే ఎక్కువగా ఉంది' అని వాయు నాణ్యతా నిపుణుడు డాక్టర్ భూపేష్ అధికారి చెప్పారు. అయినప్పటికీ వాయు కాలుష్యం విషయంలో మనమేమీ చేయలేకపోతున్నామని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన గాలి నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. 'మన ప్రాంతంలో వాయు కాలుష్యానికి కారణమేమిటో, దానిని ఎలా నివారించాలో



మనకు తెలుసు. స్వచ్ఛమైన గాలి కోసం మనం ప్రభుత్వంతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయాల్సి ఉంది' అని భూపేష్ వివరించారు. అడవులలో ఏర్పడుతున్న అగ్ని ప్రమాదాలు వాయు కాలుష్యానికి కారణమవుతున్నాయని నివేదిక తెలిపింది. వాతావరణ మార్పులు, నివాస ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలను తగలబెట్టడం కూడా కాలుష్య కారకాలు అవుతున్నాయి. ఈ కాలుష్యం జీవవైవిధ్యం పైన ప్రతికూల ప్రభావం చూపుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మంచు పర్వతాలు ఆందోళన కలిగించే స్థాయిలో కరిగిపోతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ రెండు డిగ్రీలు పెరిగితే యాభై శాతం మంచు పర్వతాలు కనుమ రుగవుతాయి. ఫలితంగా నదీ ప్రవాహాలపై ప్రభావం పడుతుంది. స్వచ్ఛమైన నీటికి సంబంధించిన జీవవైవిధ్యం, వ్యవసాయం, తాగునీరు, ఇతర మానవ అవసరాల విషయంలో కూడా తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటాయి. వాయు నాణ్యత పడిపోవడంపై నిపుణుల నివేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

# ధాన్యం కొనుగోళ్లలో కోతలు

పెద్దపల్లి : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 'కోత'లు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆయా కేంద్రాల ద్వారా రైతులు ప్రతి సీజన్‌లో దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో పాటించాల్సిన నిబంధనలను కేంద్రాల నిర్వాహకులు పాటించకుండా రైస్‌మిల్లర్లతో కలిసి దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో క్వింటాలు ధాన్యానికి 4 నుంచి 6 కిలోల వరకు తరుగు పేరిట కోతలు విధిస్తున్నారు. ఈ యాసంగిలో జిల్లాలో 1,99,451 ఎకరాల్లో రైతులు వరి పంటను పండించారు. తద్వారా 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో తిండి అవసరాలకు, విత్తనోత్పత్తికి 50వేల టన్నులు పోతాయని మిగతా 4 లక్షల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ డాక్టర్ సంగీతసత్యనారాయణ, అదనపు కలెక్టర్ వీ లక్ష్మీనారాయణ లక్ష్యం విధించారు. గత పది రోజుల నుంచి వరి కోతలు మొదలయ్యాయి. వేసవి కావడంతో వరి కోతలు వేగంగా జరుగుతున్నాయి. ధాన్యాన్ని ఆరబోసిన తర్వాతనే కేంద్రాలకు తీసుకవెళుతున్నారు. గత రెండు రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరాన్ని బట్టి ఇంకా అదనంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు మద్దతు ధరలు దక్కే విధంగా ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తే, ఆయా కేంద్రాల నిర్వాహకులు ప్రతి సీజన్‌లో తరుగు పేరిట కోతలు విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. కేంద్రాల నిర్వాహకులు నిబంధనలను పాటించడం లేదనే విమర్శలున్నాయి. రైతులు వరి పంట కోసి మరోసారి శుభ్రంగా తూర్పార పట్టి ఆరబెట్టిన తర్వాత వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు ఆ ధాన్యాన్ని పరిశీలిస్తారు. 16 నుంచి 17 శాతం వరకు తేమ ఉండి, తాలు, మట్టిపెళ్లలు, ఇతరత్రా చెత్తాచెదారం లేని ధాన్యానికి కనీస



నాణ్యత(ఎఫ్ఏక్యూ) పర్మిట్‌తో పాటు టోకెన్ జారీ చేస్తారు. ఆ మేరకు రైతుల ధాన్యాన్ని కేంద్రం నిర్వాహకులు తూకం వేయాల్సి ఉంటుంది. తూకం వేసిన తర్వాత వెంటనే టాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కేంద్రాల నిర్వాహకులు అవేమి పట్టించుకోవడం లేదు. కేవలం ఒక చిట్టి మీద మాత్రమే తూకం వేసిన ధాన్యం వివరాలను తాత్కాలికంగా రాసి ఇస్తున్నారు. కొంతమంది రైతులకు సంబంధించిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసిన తర్వాత ఆ కేంద్రానికి కేటాయించిన రైస్‌మిల్‌కు ఆ ధాన్యాన్ని పంపిస్తుంటారు. అక్కడ ఆ ధాన్యాన్ని పరిశీలించి మిల్లర్లు కోతలు విధిస్తున్నారు. ఆ మేరకు కేంద్రం నిర్వాహకులు రైతులు ఇచ్చిన ధాన్యంలో కోతలు విధించి పేమెంట్ కోసం ట్యాబ్‌లో వివరాలను నమోదు చేసి తక్ పట్టీలు ఇస్తున్నారు. రైస్‌మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కయి క్వింటాలుకు 4 నుంచి 6 కిలోల వరకు తరుగు తీసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ తంతు అంతా ఎక్కువగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే కేంద్రాల్లోనే జరుగుతుండడం గమనార్హం. గత ఏడాదిన్నర కాలంగా వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కోతలు విధిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# 'ఉపాధి' పనులు ముమ్మరంగా చేపట్టాలి



నల్లగొండ, : మహాత్మాగాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామాల్లో ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారుల ను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్భూ గుప్తాతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, ఎంపీవోలు, ఏపీవోలతో సమావేశం నిర్వహించారు. మండలాల్లో కూలీల మొబిలైజేషన, కంపోస్ట్ తయారీ, వైకుంఠధామాల నిర్మాణం, తెలంగాణ క్రీడా ప్రగ తి ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనం, బృహత పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, నర్సరీలు తదితర పనులను సమీక్షించా రు. ఉపాధి హామీ ద్వారా కూలీలకు పనులు కల్పించి పను లు విస్తృత స్థాయిలో ఉధృతం చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలకు సంబంధించిన సమగ్ర వివరాల జాబితా ప్రతి గ్రామ పంచాయతీల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. గతంలో ఉపాధి పనుల్లో పాల్గొని ప్రస్తుతం పని మానేసిన వారి జాబితా రూపొందించి వారు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా పనులు కల్పించాలని కోరిన వారి జాబితా తయారు చేసి వారిని పనికి హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన పనులు గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, మస్టర్ మానిటరింగ్, పేమెంట్స్ వంటివి అధికారులు లక్ష్యం ఉం చుకొని పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పంపే నివేదికలకు పొంతన ఉండడంలేదన్నారు. పది మందిని యూనిట్‌గా తీసుకుని, వారికి గుర్తించిన పనికి సంబంధించిన మార్కింగ్ చేసి గిట్టుబాటు కూలి అధికంగా కల్పించేలా పనులు జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నర్సరీల్లో జూన వరకు మొక్కలు ఏపు గా ఎదిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే సీజన వరకు మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత పల్లె ప్రకృతి వనాలను ఎప్పటికప్పుడు సందర్శించాలని కోరారు. గ్రామాల్లో దీర్ఘకాలికంగా పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులను మందలించారు. ఇకనుంచి ఏ పనులు పెండింగ్‌లో ఉంచకూడదని, అందుకోసం అధికారుల బృందం తనతో పాటు నియోజకవర్గాల చొప్పున తనిఖీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్భూగుప్తా, డీఆర్‌డీవో కాళిందిని, జిల్లా పరిషత సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్థనరెడ్డి పాల్గొన్నారు

## హైదరాబాద్ లోనూ లేఆఫ్‌లు..

# ఆందోళనలో ఐటీ రంగం!


హైదరాబాద్ :ఆర్థిక మాంద్యం, అనిశ్చితి భయంతో పలు దిగ్గజ కంపెనీలు సైతం తమ సిబ్బందిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను తీసివేశాయి. ఇప్పుడు ఆ లేఆఫ్స్ కల్చర్ హైదరాబాద్ కూ పాకింది. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే దాదాపు 15 వేల కొలువులు ఊడినట్టు తెలుస్తోంది. వచ్చే ఆర్నెళ్లలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కు ప్రపంచవ్యాప్తంగా 2.20 లక్షల మంది ఉ ద్యోగులున్నారు. వీరిలో 18 వేల మంది ఉద్యోగులుండగా.. 13 వేల మంది సైబరాబాద్, బెంగళూరుల్లోని మైక్రోసాఫ్ట్ ఆర్‌అండ్‌డీ, బిజినెస్ డెవల్‌పమెంట్ సెంటర్లలో పనిచేస్తున్నారు. జనవరిలో ఈ సంస్థ లేఆఫ్ లను ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా సహా పలు దేశాల్లోనూ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు స్వస్తి పలకాల్సి వచ్చింది. కొన్ని రోజుల క్రితం సైబరాబాద్ క్యాంప్‌సలోని 600 మంది ఉద్యోగులపై



వేటు పడింది. త్వరలో ఇది మరింత మంది ఉద్యోగులపై ప్రభావం చూపించనున్నట్టు తెలుస్తోంది. పరిశోధన, అభివృద్ధి, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో లేఆఫ్ లు ఎక్కువగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. అమెజాన్‌కు అమెరికా తర్వాత అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉ ంది. ఇక్కడ 9 వేల మంది పనిచేస్తుండగా.. వారిలో 1,200 మందిని ఆ సంస్థ తీసివేయడం ఆందోళనకరంగా మారింది.

# ఈత సరదా.. కారాదు విషాదం

జగిత్యాల : ఎండకాలం వచ్చేసింది. మునుపటిలా కాకుండా ప్రస్తుతం నట్టెండ కాలంలోనూ చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండల్లా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటివైపు పరుగులు పెడుతున్నారు. ఈతలు కొడుతూ కేరింతలు కొడుతున్నారు. వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, ఈత నేర్చుకోవడాని కి మరి కొందరు, సరదాగా గడిపేందుకు ఇంకొందరు.. నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు. ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాతనైతే విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారితీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే.. చీకట్లోకి నెట్టివేస్తున్నది. నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు.. అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. నీటి విషయంలో అవగాహన లేకపోవడం, తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక, ఈత రాకున్నా నీటిలోకి దిగడం, ప్రవాహ నీటిలో ఈత కొట్టడం, చెరువులు, బావులు, కాలువల్లో



ఈత పేరుతో ప్రయోగాలు చేయడం, చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటివి జరగకుండా ఉ ండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

# బిడ్డను బడికి పంపే ముందు..

రమ్య కూతురు స్వప్నకు మూడేళ్లు. తను ఈ ఏడాది స్కూలుకు పంపించాలని రమ్య సిద్ధమవుతోంది. 'స్పష్టంగా మాటలే రాని పిల్ల వేగంగా అక్షరాలు నేర్చుకోగలదా?' అని తెగ ఆందోళన పడుతోంది. 'అనవసర భయాలు పెట్టుకోవద్దు. ముందు స్కూలుకు పంపించు. అన్నీ అక్కడే నేర్చుకుంటుంది' అని రమ్య భర్త పదేపదే రమ్యపై కేకలు వేస్తున్నాడు. ఈ బాధ, ఆందోళన రమ్య ఒక్కదానిదే కాదు, మొట్టమొదటిసారి పిల్లలను స్కూలుకు పంపే చాలామంది తల్లిదండ్రులది. స్కూలుకు పంపే ముందే పిల్లలకు అక్షరాలపై అవగాహన కల్పిస్తే వారు తొందరగా స్కూల్లో రాణిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ చిన్నారుల్లో అక్షరాల పట్ల అవగాహన రావటానికి ఇంట్లోనే చిన్న చిన్న పనులు చేస్తే సరిపోతుంది. శబ్దాలను గుర్తించడం, కొంతమంది పిల్లలు గడగడ మాట్లాడుతూ మధ్యమధ్యలో కొన్ని అక్షరాలను తప్పుగా పలుకుతుంటారు. అక్షరాలను గుర్తించడంలో వాటి శబ్దాన్ని గుర్తు పెట్టుకోవడం చాలా ముఖ్యం. అందుకని పిల్లలు తప్పుగా పలికే శబ్దాలను గుర్తించి, సరైనవాటిని నేర్పించాలి. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ముద్దుముద్దు



మాటలకు సంబరపడిపోతూ పొరబాట్లను సరిచేయరు. పెద్దాయ్యక వాళ్లే నేర్చుకుంటారులే అనుకుంటారు. కాని చిన్నదైనా, పెద్దదైనా తప్పు జరిగినప్పుడే ఆ పొరబాటు గుర్తించే లక్షణం పిల్లలకు చెప్పాలి. అలా చేస్తే ఆడుతూ, పాడుతూ, మాట్లాడుతూనే అక్షరాలపై పిల్లలు అవగాహన పెంచుకుంటారు.

# నేటి తరానికి నాటి చరిత్ర ప్రచారం..

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశ ప్రజల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఉద్యమ స్ఫూర్తి ఎవరూ మరిచిపోలేనిది. అప్పుడు చాలా మంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పాల్గొన్నారు. అటువంటి నాయకుల మీద కొంతమంది అధికార నాయకులు బురదచిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ రూప్ రేఖా వర్మ ప్రజలకు చరిత్ర గురించి చెప్పాలనుకున్నారు. ఆనాటి ఘటనలు కరపత్రాల రూపంలో ప్రచురించి వీధుల్లో తిరుగుతూ పంచుతున్నారు. 77 ఏళ్ల వయసులో ఉండి కూడా 'చరిత్రను ఎవరూ మరిచిపోకూడదు. ఆనాటి నిజ చరిత్రను మరోసారి గుర్తు చేసుకుందాం' అనే నినాదంతో ఆమె ముందుకు వెళుతున్నారు. ప్రొఫెసర్ రూప్ రేఖా వర్మ ఒక స్త్రీవాది. స్త్రీల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. లక్నో విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా, డిపార్ట్‌మెంట్ హెడ్‌గా కూడా పనిచేశారు. స్వాతంత్ర్య కాలం నాటి పరిస్థితులను, పోరాటాల చరిత్రను అధ్యయనం చేసి 48 పరిశోధనా గంథ్రాలను వెలువరించారు. ఆమె అలీఘర్ ముస్లిం విశ్వద్యాలయం, మహిళా సమాఖ్య భత్‌ఖండే సంగీత విశ్వవిద్యాలయం, సోషల్ వెల్ఫేర్ బోర్డుతో సహా వివిధ విద్యా కమిటీలలో పని చేశారు. లక్నో యూనివర్సిటీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉమెన్స్ స్టడీస్‌ను ఆమె ఆధ్వర్యంలోనే స్థాపించారు. రిటైర్ అయిన తర్వాత ఆమె మహిళలపై హింస, మతపరమైన హింసకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఈ కృషికి గానూ ఆమె 'కమ్యూనల్ హార్మొనీ, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని పొందారు. గృహహింస, ఆఫీసులలో వేధింపులకు గురవుతున్న ఎంతో మంది మహిళలకు ఆమె అండగా నిలిచారు.

# అటకెక్కిన పాడి గేదెల పంపిణీ పథకం

హనుమకొండ,: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాడి గేదెల పంపిణీ పథకం అటకెక్కింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆశించిన పాడి రైతులకు చివరకు నిరాశే మిగిలింది. కొంత మందికి మాత్రమే సబ్సిడీపై పాడిగేదెలను అందచేసి మిగతా వారికి మొండి చేయిచూపారు. పాడి గేదెల కోసం డీడీలు కట్టి కూడా పడిగాపులు పడుతున్నారు. మరో వైపు కొత్త డీడీలను తీసుకోకపోవడంతో మిగిలిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతులకు రూ.800 కోట్ల వ్య యంతో 2లక్షల గెదేలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. పాల ఉత్పత్తి వ్యాపారంలో ఉన్న రైతుల ఆదాయాన్ని ఈ పథకం పెంచుతుందని అందరూ భావించారు. కానీ ఆచరణలోనే పథకం అమ లులో పూర్తిగా విఫలమైంది. ఈ గేదెల పంపిణీ పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు. సబ్సిడీపోను తమ వంతు వాటా మొత్తాన్ని డీడీల ద్వారా చెల్లించారు. 2018 ఆగస్టు 1 నుంచి పాడి గేదెల పంపిణీ పథకం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 5.15 లక్షల వరకు ఆవు లు, పాడిగేదెలు ఉన్నాయి. ఉ మ్మడి వ్యాప్తంగా పాల ఉత్ప త్తి జీవనా ధారంగా బతుకుతున్న వారు 3.50 లక్షల మంది వరకు ఉన్నారు. వరంగల్, జనగామ, మహబూ బాబాద్ జిల్లాలో పాడి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు. హను మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, దామెర, ఆత్మకూరు మండలాల్లో కూడా పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉ న్నారు. ముఖ్యంగా మొదటి నుంచి వర్షాధార ప్రాంతమైన జనగామ జిల్లాలోని చాలామంది రైతులు పాల ఉత్పత్తిని ఉ పాధిగా మలచుకొని జీవిస్తున్నారు. జిల్లా కేంద్రాలకు సమీపంలోని పాడి రైతులు పాలను నేరుగా హోటళ్లకు, గృహాలకు సరఫరా చేస్తున్నారు. దూర ప్రాంతాల్లోని రైతు లు సంఘాలకు పోస్తున్నారు. ఇంటింటికీ తిరిగి పాలు పోస్తే సంఘాలకు పోసినదానికన్నా ఎక్కువ లాభం ఉంటుంది. ఈ నేపథ్యం లో పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాడి రైతుల ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటును అందిచేందుకు ప్రభుత్వం ఈ పాడి గేదెల పంపి ణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో పాడి గేదె కొనుగోలుకు సుమారు రూ. 80వేలు ఖర్చ వుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 75 శాతం రాయితీ ఇవ్వగా మిగతా రూ.20వేలను లబ్ధిదా రుడు తనవాటాగా ముందుగానే డీడీ తీసి ఇవ్వాలి. మిగిలిన రైతులకు 50 శాతం రాయితీ ఉండగా రూ.40వేలను ముం దుగానే చెల్లించాలి. అనంత రం పశు సంవర్ధకశాఖ అధికా రులు లబ్ధిదారులను వివిధ రాష్ట్రాలకు తీసుకువెళ్లి వారు ఎంపిక చేసుకున్న గేదెలు లేదా ఆవులను తీసుకొని వస్తారు. ఈ పథకం కింద 82,472 మంది లబ్ధిదారుల గుర్తించారు. వారి చేత డీడీలు కట్టించారు. ఇందులో సగం మందికి కూడా గేదెలను పంపిణీ చేయ లేదు. వీరంతా పశు సంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరు గుతున్నారు. ఈ పథకం కింద సంఘాల్లో సభ్యులైనవారిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించారు. సభ్యులుకానివారు, ఇంటింటికి తిరిగి పాలు అమ్ముకునేవారిని గుర్తించకపోవ డంతో వారు నిరాశకు గురయ్యారు. ఒకటీ రెండు పాడి గేదెలు, అవులను పెంచుకొని ఇంటింటికీ తిరిగి అమ్ముకునే తమను విస్మరించడం ఏ మాత్రం తగదని వారంటున్నారు. ఈపథకం కింద తమను కూడా ఆదుకోవాలని కోరు తున్నారు. గతంలో పథకం కింద అర్హులైనవారి నుంచి డీడీలు తీసుకున్న అదికారులు, అర్హులైన కొత్తవారి నుంచి డీడీలను స్వీకరిం చడం లేదు. పాతవారే చాలామంది మిగిలి ఉ ండడంతో కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి అధికారులు సుముఖత వ్యక్తం చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. పాడి గేదల పథకం అమలులో ఇబ్బం దులు ఎదురవ టం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు




కాకపోవడానికి కారణంగా చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల గేదెలు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక సరైన పాలదిగుబడిని ఇవ్వటం లేదు. ఈనేపథ్యంలో స్థాని కంగానే పాడి గేదెలను కొనుగోలు చేసేలా అనుమతించాన్న లబ్ధిదారుల విన్నపా న్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువ చ్చిన వాటిల్లో వయసు మీరినవి, నాణ్యతమైన సంతతి కానివి తక్కువ పాలఉత్పత్తి సామర్థ్యం కలిగినవి కూడా తీసుకువచ్చారనే విమర్శలున్నా యి. స్థానిక జాతి గేదెలు ఇక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం, మందలో తోలిన ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం పచ్చిమేత పుష్కలంగా లభిస్తున్నది. కనుక రాయితీపై పాడిగేదెలను ఎక్కువ మందికి ఇవ్వాలని, ముఖ్యంగా సంఘాల్లో లేనివారికీ పథకం వర్తింప చేయాలని పాడిగేదెల పెంపకందారులు కోరుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**